




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



RNI TELTEL/2021/81079

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

**కావలెను**

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

**సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.**

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి: 04 సంచిక: 183 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 12 సోమవారం ఆగస్టు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-


# కాకపుట్టిస్తున్న... గుత్తా?





## గులాబీకి దూరం... మానసికంగా కాంగ్రెస్‌కు దగ్గరగా..

## విమర్శల బాణాలు ఎక్కుపెడుతున్న మండలి ఛైర్మెన్

## బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆయన వ్యాఖ్యలు దుమారం

## పదవి నుంచి తప్పిస్తారనే ఆందోళన ?

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరగా పూర్తి చేసి , జిల్లాను సస్యశ్యామలం చెయ్యాలి. మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు.సుంకిశాల అవసరం లేని ప్రాజెక్టు అని సుంకిశాల ప్రాజెక్టును ఆనాడే వ్యతిరేకించినట్టు చెప్పారు. సుంకిశాల కోసం పెట్టిన ఖర్చు ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టుకు పెట్టి ఉంటే నల్గొండ జిల్లా రైతులకు, ప్రజలకు మేలు జరిగేది..." అని గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ లో దుమారం రేపుతున్నాయి. ఈ ఒక్క సారే అని కాదు.. అవకాశం దొరికినప్పుడల్లా బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శల దాడి చేస్తూనే ఉన్నారు."

**హైదరాబాద్, ఆగస్టు 11,** తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన సొంత పార్టీ బీఆర్ఎస్ లో కాకరేపుతున్నారు. సాంకేతికంగా శాసన సభ స్పీకర్ కానీ, శాసన మండలి ఛైర్మన్ కానీ ఏ పార్టీకి చెందిన వారై ఉండరు. ఆ పదవికి ఎన్నికయ్యే వరకు ఉన్న పార్టీ క్రియాశీలక, సాధారణ సభ్యత్వాలకు రాజీనామా చేస్తారు. అపుడు ఏ పార్టీకి చెందిన వారుగా వారు ఉండరు.వాస్తవానికి శాసన మండలి సభ్యునిగా ఎమ్మెల్యే కోటాలో అవకాశం ఇచ్చింది, శాసన మండలి ఛైర్మన్ గా రెండో సారి ఆ పదవిలో కూర్చోబెట్టింది బీఆర్ఎస్ అయినా, సాంకేతికంగా ఆయన పార్టీ సభ్యుడు కారు. దీనికి అవకాశంగా తీసుకుని ఇపుడు పార్టీ విధానాలపై, నాటి ప్రభుత్వ పాలనపై, పాలకుల తీరుపై అవకాశం చిక్కినప్పుడల్లా విమర్శల బాణాలు ఎక్కుపెడుతున్నారు.మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తాజాగా బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేయడమే కాకుండా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కితాబు ఇచ్చారు. " కృష్ణా బేసిన్ లో నల్గొండ జిల్లాకి చెందిన సాగునీటి ప్రాజెక్టుల పనులను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, గత పాలకులు నిర్లక్ష్యం చేశారు.గోదావరి నదిపైన ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసి, కృష్ణా బేసిన్లో నిర్మించే ప్రాజెక్టులను అశ్రద్ధ చేశారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై

మిగతా 2లో

# రూ.31,532 కోట్ల పెట్టుబడులు

## దాదాపు 30,750 కొత్త ఉద్యోగాలు

## 19 కంపెనీలతో సంప్రదింపులు.. ఒప్పందాలు

## విజయవంతంగా ముగిసిన అమెరికా పర్యటన

## దక్షిణకొరియాకు బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** సీఎం అమెరికా పర్యటన విజయవంతమైంది. తెలంగాణలో పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో రూ. 31532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించింది. అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన లభించింది. ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర



ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. దీంతో రాష్ట్రంలో 30750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రభుత్వ అధికారుల బృందం ఈ నెల 3వ తేదీన అమెరికా పర్యటనకు బయల్దేరింది. ముఖ్యమంత్రి సారథ్యంలోని రాష్ట్ర

మిగతా 2లో

# దేశ ఆర్థిక వ్యవస్థలో హైదరాబాద్ స్థానం చాలా గొప్పది

## హైదరాబాద్ నుండే రాష్ట్రానికి అధిక ఆదాయం

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 80 శాతం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయినప్పటికీ ఆ ఆదాయాన్ని రాష్ట్ర ప్రజల అవసరాలకు ఆశించిన స్థాయిలో వినియోగించడం లేదని విమర్శించారు.



2

# మరో రెండు రోజులు వర్షాలు

## ఏడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..!!

తెలంగాణలో రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తనం, బలమైన నైరుతి రుతుపవనాల కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



2

# వివాదాల్లో బిత్తిరి సత్తి !

## మండిపడుతున్న హిందు సంఘాలు

## సైబర్‌క్రైమ్‌లో పలు ఫిర్యాదులు

## కేసులు ఎదుర్కోవడానికి సిద్ధమంటూ రవి సవాల్

**హైదరాబాద్, ఆగస్టు 11,** బిత్తిరి సత్తి? అలియాస్ చేవేళ్ల రవి. తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియనివారు ఉండరు. పలు న్యూస్ ఛానెళ్లలో పనిచేసిన ఆయన తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తెలంగాణ యాస, వింతైన హావభావాలతో అందరినీ ఆకట్టుకున్నారు. వీ6లో ప్రసారమయ్యే తీన్మార్ వార్తలతో వెలుగులోకి వచ్చాడు. తర్వాత టీవీ9, సాక్షి న్యూస్ ఛానెళ్లలోనూ పనిచేశారు. వీ6లో సావిత్రి, బిత్తిరి సత్తి కాంబినేషన్ బాగా సక్సెస్ అయింది. అయితే తర్వాత కాలంలో ఆ వార్తల రేటింగ్ తగ్గడంతో బిత్తిరి సత్తి బయటకు వచ్చేశారు. న్యూస్ రీడర్‌గా ఉన్నప్పుడే కొన్ని సినిమాల్లో నటించారు. తుపాకి రాముడు సినిమాలో హీరోగా కూడా చేశారు. కొన్ని సినిమా ఫంక్షన్లకు యాంకర్‌గా, గెస్ట్‌గా, వ్యవహరించారు. కొన్ని టీవీ ప్రోగ్రాంలలో కూడా పార్టిసిపేట్ చేశారు. ప్రస్తుతం సొంతంగా యూట్యూబ్ ఛానెల్ పెట్టుకుని ప్రోగ్రాంలు చేస్తున్నారు. తాజాగా ఆయన ఓ



వివాదంలో చిక్కుకున్నాడు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే భగవద్గీతను కించపరిచేలా బిత్తిరిసత్తి చేసిన వీడియో ఇపుపడు కాంట్రవర్సీకి కారణమైంది. దీనిపై హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. దీంతో ఆగ్రహించిన ఈ సంఘాలు బిత్తిరి సత్తిపై సైబర్ క్రై మ్ లో ఫిర్యాదు చేశాయి. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.బిత్తిరి సత్తి మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు. జీరో స్థాయి నుంచి హీరో వరకు ఎదిగాడు ఇందుకు ఎంతో కష్టపడ్డాడు. న్యూస్ రీడర్ నుంచి సినిమాలో హీరోగా కూడా చేశారు. అయితే.. ఎంత ఎదిగినా.. ఒదిగి ఉంటాలంటారు. కానీ బిత్తిరి సత్తి.. తన సెలబ్రిటీ ఇమేజ్‌ను దుర్వినియోగం చేసి చాలాసార్లు కాంట్రవర్సీ అయ్యాడు. తాజాగా ఆయన చేసిన ఓ వీడియోలో భగవద్గీతను అనుకరిస్తూ.. తనదైన శైలిలో వ్యంగ్యంగా బిత్తిరి సత్తి చేసిన స్కిట్‌పై నెటిజన్స్ మండిపడుతున్నారు. అటు హిందూ సంఘాలు కూడా

మిగతా 2లో

# శ్రీశైలం నుంచి తగ్గిన ఇన్‌ఫ్లో..

## 8 గేట్ల ద్వారా నాగార్జున సాగర్ నీటి విడుదల



శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో నాగార్జునసాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లను 26 నుంచి 8 క్రస్ట్ గేట్లకు తగ్గించి నీటి విడుదల చేస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### వివాదాల్లో బిత్తిరి సత్తి !

ఈ బిత్తిరి సత్తి చేసిన ఈ వీడియోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ వీడియో హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా ఉందని మండిపడుతున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ హిందూ సంఘం అయిన రాష్ట్రీయ వానరసేన వాళ్లు ఈ వీడియోపై బిత్తిరి సత్తికి అల్టీమేటం జారీ చేశారు. అంతేకాదు సోషల్ మీడియాలో వీడియోను తెలిగించి హిందూ సంఘాలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.. బిత్తిరి సత్తి తన వీడియోలో హిందువులను కించపరిచేలా లేవని సమర్థించుకున్నాడు. హిందూ సంఘాలు తనపై ఎలాంటి కేసులు పెట్టిన ఎదుర్కోవడానికి సిద్ధమని వాళ్లకు సవాల్ విసిరారు. దీంతో హిందూ వానర సేన సభ్యులు సైబర్ క్రై మ్ పోలీసులను ఆశ్రయించి బిత్తిరి సత్తిపై కేసు నమోదు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రై మ్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఇదిలా ఉంటే.. బిత్తిరిసత్తి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ప్రచారం చేశారు. ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన బిత్తిరి సత్తి చేరికతో పార్టీకి బలం పెరిగిందని హరీశ్‌రావు కూడా ప్రకటించారు. కానీ, ఎన్నికల్లో ఫలితాలు వ్యతిరేకంగా రావడంతో బిత్తిరిసత్తి పార్టీకి కూడా దూరంగా ఉంటున్నారు.

### దేశ ఆర్థిక వ్యవస్థలో హైదరాబాద్ స్థానం చాలా గొప్పది

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 80 శాతం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయినప్పటికీ ఆ ఆదాయాన్ని రాష్ట్ర ప్రజల అవసరాలకు ఆశించిన స్థాయిలో వినియోగించడం లేదని విమర్శించారు. ఆదివారం జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి హైదరాబాద్ నగరం అతి ముఖ్యమైనదని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో హైదరాబాద్ స్థానం చాలా గొప్పదని కొనియాడారు. గత ఇరవై, ముప్పై ఏళ్లుగా నగరం గణనీయంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, విద్యా, రక్షణ, రియల్ ఎస్టేట్ వంటి రంగాలు పురోగతిలో దూసుకుపోతున్నాయని అన్నారు.రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడక పోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్ని రకాల సహాయం చేయడానికి ముందుటుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్ర ఆదాయంలో 80 శాతం ఒక్క హైదరాబాద్ నగరం నుండే వస్తుందని అన్నారు. ఈ ఆదాయాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ప్రజలకు సంబంధించిన అనేక అభివృద్ధి పనులు పూర్తి చేయవచ్చునని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజల గురించి ఆలోచన చేయకుండా వారి స్వంత ప్రయోజనాలకు రాష్ట్ర ఆదాయాన్ని ఖర్చు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు.

### మరో రెండు రోజులు వర్ష సూచన..!

హైదరాబాద్ : తెలంగాణలో మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉపరితల ఆవర్తనం, బలమైన నైరుతి రుతుపవనాల కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉంది. ఈ మేరకు వర్షం కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వానలు కురిసే సమయంలో బయటకు వెళ్లకపోటమే ఉత్తమమని అధికారులు సూచించారు.ఇక రాజధాని హైదరాబాద్ నగరం విషయానికొస్తే.. ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంటుందని చెప్పారు. సాయంత్రం తర్వాత జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

నగరంలో కొద్ది రోజులుగా సాయంత్రం, రాత్రి వేళల్లో వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో జల్లులు పడుతున్నాయి. మధ్యాహ్నం కాస్త ఎండగా అనిపించినా.. సాయంత్రానికి వాతావరణం చల్లబడి వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.

### కాక పుట్టిస్తున్న గుత్తా... ?

చూపించినన శ్రద్ధ, కృష్ణా బేసిన్ లో నిర్మిస్తున్న ప్రాజెక్టులపై చూపలేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరగా పూర్తి చేసి , జిల్లాను సస్యశ్యామలం చెయ్యాలి. మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు.సుంకిశాల అవసరం లేని ప్రాజెక్టు అని సుంకిశాల ప్రాజెక్టును ఆనాడే వ్యతిరేకించినట్టు చెప్పారు. సుంకిశాల కోసం పెట్టిన ఖర్చు ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టుకు పెట్టి ఉంటే నల్గొండ జిల్లా రైతులకు, ప్రజలకు మేలు జరిగేది...” అని గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ లో దుమారం రేపుతున్నాయి. ఈ ఒక్క సారే అని కాదు.. ఇటీవల కొద్ది నెలలుగా అవకాశం దొరికినప్పుడల్లా ఆయన బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శల దాడి చేస్తూనే ఉన్నారు.గుత్తా సుఖేందర్ రెడ్డి మూడుపర్యాయాలు ఎంపీగా పనిచేశారు. మొదటి సారి టీడీపీ నుంచి కాగా, ఆ తర్వాత రెండు పర్యాయాలు కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. 2014 లో మూడో సారి ఎంపీగా గెలిచినా.. కొన్నాళ్ళకే ఆయన గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. తన ఎంపీ పదవిలోనే దాదాపు చివరికంటా కొనసాగి ఆ తర్వాత రాజీనామా చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సమితికి తొలి చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నారు. ఆ తర్వాత శాసన మండలి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికై, మండలి చైర్మన్ కూడా అయ్యారు.పదవీ కాలం ముగిశాక, రెండో సారి కూడా ఎమ్మెల్సీగా, మండలి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. కానీ, ఆయన కోరుకున్న విధంగా, పార్టీలో చేరే ముందు ఇచ్చిన హామీ మేరకు ఆయనకు కేసీఆర్ మంత్రి పదవి ఇవ్వలేక పోయారు. తన రాజకీయ వారసునిగా తన తనయుడు గుత్తా అమిత్ రెడ్డి రాజకీయ అరంగేట్రానికి గుత్తా చాలా ప్రయత్నాలు చేశారు.నల్గొండ లోక్ సభ స్థానం లేదంటే, భువనగిరి స్థానం నుంచి ఏదో ఒక చోటు నుంచి టికెట్ కావాలని కోరారు. కానీ, జిల్లా నాయకులంతా ముక్త కంఠంతో గుత్తా తనయుడికి టికెట్ ఇవ్వొద్దని, తమ ఓటమిలో గుత్తా సుఖేందర్ రెడ్డి పాత్ర ఉందంటూ అధిష్టానికి ఫిర్యాదు చేశారు. దీంతో గుత్తా అమిత్ కు బీఆర్ఎస్ నుంచి ఎంపీ టికెట్ దక్కలేదు. ఈ పరిణామాల తర్వాత అమిత్ బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. ఇక, అప్పటి నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంపై, గత ప్రభుత్వంలోని మంత్రులు, నాటి సీఎం కేసీఆర్ పై విమర్శలు చేస్తూనే ఉన్నారు.బీఆర్ఎస్ నుంచి మండలి చైర్మన్ గా ఎన్నికైన గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆ పార్టీ అగ్ర నాయకత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతుండడంతో తనపై అవిశ్వాసం పెట్టి ఆ పదవి నుంచి తప్పిస్తారేమో అన్న ఆందోళనలో ఉన్నారు. మండలిలో 40 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ కు ఏమాత్రం బలం లేదు.చేరికల ముందు వరకు బీఆర్ఎస్ కు 29 మంది సభ్యులు ఉంటే, కాంగ్రెస్ కు కేవలం 4 ఎమ్మెల్సీలే ఉన్నారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి 6 మంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్ గూటికి చేరారు. ఇపుడు బీఆర్ఎస్ చేతిలో 23 మంది, కాంగ్రెస్ వద్ద 10 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. టీచర్ ఎమ్మెల్సీ(ఇండిపెండెంట్లు ) సహా అంతా కలిపి 38 మంది సభ్యులు ఉన్నారు.మండలిలో బీఆర్ఎస్ శాసన సభా పక్షం లేకుండా మూడింట రెండొంతుల మందిని లాగేసే ప్రయత్నాల్లో కాంగ్రెస్ ఉంది. దీనిలో భాగంగానే ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుంది. ఇలా బీఆర్ఎస్ నుంచి కావాల్సినంత మంది వస్తే చైర్మన్ పై అవిశ్వాసం పెట్టడానికే వీలుండదు. ఈ కారణంగానే కాంగ్రెస్ పార్టీలో నేరుగా చేరే అవకాశం లేకపోవడం, గుత్తా అనధికారికంగా కాంగ్రెస్ వ్యక్తిగానే భావిస్తూ బీఆర్ఎస్ పై, గత ప్రభుత్వ విధానాలపై విమర్శల గళం వినిపిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఆయన ఇప్పటికే బీఆర్ఎస్ కు దూరమై, మానసికంగా కాంగ్రెస్ కు దగ్గర అయ్యారని అభిప్రాయ పడుతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ఆయన సొంత జిల్లా నల్గొండ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ పట్టించుకోలేదని విమర్శించడానికి సుంకిశాలలో చేపట్టిన తాగునీటి ప్రాజెక్టు పంప్ హౌజ్ సర్జ్ పూల్ రిటైనింగ్ వాల్ కూలిపోవడం, ఈ పథకం కోసం ఏకంగా రూ.2,215 కోట్లు వెచ్చించనుండడం, ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గాన్ని అసలే పట్టించుకోవపోవడం వంటి అంశాల ప్రాతిపదికగా మరో మారు గుత్తా సుఖేందర్ రెడ్డి బీఆర్ఎస్ పై విరుచుకుపడ్డారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### రూ. 31.532 కోట్ల పెట్టుబడులు

ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు యాభైకి పైగా బిజినెస్ మీటింగ్, మూడు రౌండ్ మీటింగ్లలో పాల్గొంది. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి. ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కాగ్నిజెంట్, చార్లెస్ స్క్వాబ్, ఆర్సీసియం కార్నింగ్, ఆమ్జెన్, జొయిటిస్, హెచ్సీఏ హెల్త్ కేర్, వివింట్ ఫార్మా, థర్మో ఫిసర్, ఆరమ్ ఈక్విటీ, ట్రైజిన్ టెక్నాలజీస్, మోనార్క్ ట్రాక్టర్ కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు, కొత్త కేంద్రాలు నెలకొల్పేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పుకోదగ్గ మైలు రాయిగా నిలిచింది. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ఈ పర్యటనలో యాపిల్, గూగుల్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలతో, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతోనూ చర్చలు జరిపింది. శనివారం అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని ముఖ్యమంత్రి దక్షిణ కొరియాకు బయల్దేరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ బృందం అమెరికా పర్యటనపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలతో సంప్రదింపులు, చర్చలతో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త భాగస్వామ్యానికి నాంది పలికిందని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలకు అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించిందని అన్నారు. తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు తరలిరావటం శుభసూచకమని అన్నారు. అమెరికా వ్యాపార సామ్రాజ్యానికి తెలంగాణను సరికొత్తగా పరిచయం చేయగలిగామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు గారు అన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వం అందించే సహకారాన్ని చాటిచెప్పేందుకు ఈ పర్యటన సత్ఫలితాలను అందించిందని అభిప్రాయపడ్డారు. దీని ప్రభావంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీశైలం నుంచి తగ్గిన ఇన్‌ఫ్లో..

నందికొండ : శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో నాగార్జునసాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లను 26 నుంచి 8 క్రస్ట్ గేట్లకు తగ్గించి నీటి విడుదల చేస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వరద తగ్గుముఖం పట్టడంతో గేట్లు తగ్గించినా జనం రద్దీ మాత్రం తగ్గలేదు. పర్యాటకులు డ్యామ్ క్రస్ట్ గేట్ల ద్వారా జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను వీక్షిస్తూ సెల్ఫీలు దిగుతూ సరదాగా గడిపారు. వరద ఉధృతి నేపథ్యంలో ఆదివారం కూడా లాంచీలను నాగార్జునకొండకు, జాలీ ట్రిప్పులను నడుపలేదు.

1,20,528 లక్షల ఇన్‌ఫ్లో

శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ డ్యామ్‌కు శనివారం 3 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగగా, ఆదివారం నాటికి 1,20,528 క్యూసెక్కులకు తగ్గింది. దాంతో డ్యామ్ క్రస్ట్ గేట్లను 26 నుంచి 8 గేట్లకు తగ్గించారు. 63,120 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణా పరీవాహక ప్రాజెక్టులలోకి ఇన్‌ఫ్లో తగ్గిపోవడంతో ఆల్మట్టికి 50,000, నారాయణపూర్‌కు 25,000, జూరాలకు 90,000, తుంగభద్రకు 36,739, శ్రీశైలానికి 2,25,744 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. తుంగభద్రకు ఇన్‌ఫ్లో తగ్గిన డ్యామ్ 19వ గేట్ ఊడిపోవడంతో 55,327 క్యూసెక్కుల అవుట్ ఫ్లో వస్తున్నది. ఎగువన ఇన్‌ఫ్లో లేకున్నా తుంగభద్ర గేట్ ఊడిపోయినందున మరో 20 టీఎంసీల వరకు నీరు శ్రీశైలం మీదుగా నాగార్జునసాగర్‌కు చేరనున్నది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 (312 టీఎంసీలు) అడుగులకుగానూ ప్రస్తుతం 588.00 (306.1010 టీఎంసీలు) అడుగులు ఉన్నది. క్రస్ట్ గేట్లతోపాటు ఎడమ కాల్వ ద్వారా 8,454, కుడి కాల్వ ద్వారా 741, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,557, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. సాగర్ రిజర్వాయర్ నుంచి మొత్తం 1,03,972 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉన్నది.

### సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ ప్రారంభించిన మంత్రులు

కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2 ను తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ పంప్ హౌస్ నిర్మాణం పూర్తి కావడంతో ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా ఈ రోజు పంప్ హౌస్ ను మంత్రులు పరిశీలించారు, అంతేకాక వారు పుసుగూడెం, కమలాపురం పంప్ హౌస్ ల వద్ద పర్యటించారు. అనంతరం ప్రారంభానికి సిద్ధంగా



ఉన్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2 ట్రయల్ రన్ ను ప్రారంభించారు.

## వెంకటాపూర్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**అక్షర విజేత సిద్దిపేట**ఆదివారం రోజు సిద్దిపేట రూరల్ మండల్ వెంకటాపూర్ గ్రామం లో మాజీ సర్పంచ్ ముత్యాల దేవేందర్ రెడ్డి అధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్ పిట్ల కనకయ్య , మాజీ ఉప సర్పంచ్ కోటగిరి పాపయ్య, మాజీ వార్డు మెంబెర్ ఎల్లం , రైతు సంఘం ఉపాధ్యక్షులు జగన్ రెడ్డి, మాజీ వార్డు మెంబెర్ గోపాని చంద్రం, మాజీ వార్డ్ మెంబెర్ వజ్రవ్వ , నాయకులు చంద్రయ్య , లింగవ్వ , నిర్మలా , నర్సవ్వ , రాజు లు మరియు 200 మంది గ్రామ సభ్యులతో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీ నుండి సిద్దిపేట కాంగ్రెస్ నియోజికవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతు రుణ మాఫీ తో సహా రేవంత్ రెడ్డి అన్ని గవర్నమెంట్ స్కీమ్స్ ప్రజలకు అందిస్తున్న దానికి అక్కృషితులై కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గయ్య,మండల నాయకులు గుర్రం అంజిరెడ్డి, పుల్లూరు రాములు, రాజ మొహమ్మద్, మహేందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, రామచంద్ర రెడ్డి,శ్రీకాంత్, సదాశివరెడ్డి, బుచ్చిరెడ్డి, కలీంముద్దీన్,మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజ్ బహదూర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## యమపాశంగా మారుతున్న చీరలు- చున్నీలు- బుర్కాలు

**రన్నింగ్ బైక్ బ్యాక్ వీల్ లో**

**ఇరుక్కున్న చీర.. కిందపడి మహిళకు తీవ్ర గాయాలు.**

**ముదిగొండ మండలంలో 2 నెలల్లో ఇలాంటివి 3 సంఘటనలు.**

**అక్షర విజేత ముదిగొండ:-** మండల పరిధిలోనిఅయ్యాగారిపల్లి గ్రామానికి చెందిన మహిళ గంధసిరి నుంచి వనంవారి కిస్టాపురం వెళ్తున్న టూ వీలర్ లిఫ్ట్ అడిగి ఎక్కింది మార్గం మధ్యలో కమలాపురం దాటిన తరువాత ప్రమాదవశాత్తు రన్నింగ్ బైక్ బ్యాక్ వీల్ లో చీర ఇరుక్కొని మహిళ తలకు, కుడి మోచేతికి, కాలికి బలమైన గాయం తగలడంతో ఆ మహిళను వెంటనే హుటాహుటిన ఆటోలో ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ మెడలో ఉండే చున్నీలు యమపాశాలు గా మారుతూ ప్రాణాలు పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని బైక్ పై ప్రయాణించేటపుడు మహిళలు కంఫర్ట్ గా ఉండే డ్రెస్ లు వేసుకోవాలని బైకులకు కూడా చైన్ గార్డ్ ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. చున్నీ, చీర, బుర్కా వంటివి వేసుకున్నప్పుడు చాలా జాగ్రత్త వహించాలని అంటున్నారు.. ముఖ్యంగా చీర కట్టుకున్నప్పుడు, చున్నీ వేసుకున్నప్పుడు,బుర్కా వేసుకున్నప్పుడు బైక్ వెనుక టైర్లో ఇరుక్కోకుండా ఉండేలా చూసుకోవాలంటున్నారు. లేదంటే దుస్తులు టైర్లో ఇరుక్కుంటే తీవ్రమైన రోడ్డు ప్రమాదాలకు గురవుతామంటున్నారు. కాబట్టి బైక్ పై ప్రయాణించేటపుడు కంఫర్ట్ గా ఉండే డ్రెస్ లు వేసుకుని బట్టలు టైర్లో ఇరుక్కోకుండా ఉండేలా చూసుకోవాలని చెబుతున్నారు. మృత్యువు ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా వస్తుందో తెలియదు కాబట్టి బైక్ పై వెళ్లే అప్పుడు చాలా సేఫ్ గా ఉండాలంటున్నారు.



ఫ్టలు ఇస్తున్నారా జాగ్రత్త సుమీ!

డాక్టర్లు పోలీసులు ప్రజలకి అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## గొల్లూరు గ్రామంలో బోనాల ఉత్సవాలు

**ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం మండల పరిధిలోని గొల్లూర్ గ్రామంలో బోనాల ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ :- తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్ ,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్ ,మాజీ సర్పంచ్ లు మంత్రి రాజేష్ ,బండారి లింగం ,దీప్లాల్ ,కాడమోని ప్రభాకర్ ,విద్యాకర్ రెడ్డి ,ఆంజనేయులు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు



## మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

**ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి.**

**అక్షర విజేత మహేశ్వరం**మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఆషాడ మాస బోనాలు నిలుస్తాయని చల్లా నర్సింహా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ సరూర్నగర్ లో ఉన్న వివిధ ఆలయంలో జరిగిన బోనాల ఉత్సవాలలో భాగంగా, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు %డ% తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రజలందరూ ఆషాడ మాస బోనాలు జరుపుకుంటారన్నారు. గ్రామదేవతలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. ఆషాడ మాసంలో అమ్మవార్లు తమ పుట్టింటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, సరూర్నగర్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ శివకుమార్, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కిషోర్,సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన హరీశ్ రావు

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇటీవల గుండె పోటుతో యువకుడు కొడాలి కృష్ణ మరణించారు.



వారి కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ధైర్యంగా ఉండాలని అన్నారు. అన్ని విధాలా ఆదుకుంటానని భరోసానిచ్చారు.

## కాంగ్రెస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం

**అక్షర విజేత సిద్దిపేట**కాంగ్రెస్ పాలనలో స్థానిక సంస్థలు



నిర్వీర్యం అయిపోయాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. దుబ్బాకలో రూ.80 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 300 మందికి అందజేశారు. ఎనిమిది నెలల పాలనలో గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు రూపాయి విడుదల చేయలేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, రొట్టె రాజమౌళి, మున్సిపల్ ఛైర్ పర్సన్ వనిత భూమి రెడ్డి పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో పాడి రైతుల పరేషాన్




**అక్షర విజేత సిద్దిపేట**రెండున్నర నెలలుగా ప్రభుత్వరంగ విజయ డైరీ పాడి రైతులకు బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో 12,000 మంది పాడి రైతులు ఉండగా, 6000 మంది పాడి రైతులు 32 వేల లీటర్ల పాలను విజయ డైరీకి విక్రయిస్తున్నారు. అందుకుగాను 360 పాలసేకరణ కేంద్రాలు, 17 పాల శీతలీకరణ కేంద్రాలు ఉన్నాయి. జూన్ నుంచి 9.60 కోట్లు రావాల్సి ఉండగా, నాలుగేళ్ళుగా అందాల్సిన ప్రోత్సాహకం రూ 18. 43 కోట్లు పెండింగ్ లో ఉంది.

## కాలువల్లో నీటి విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**అక్షర విజేత సిద్దిపేట**కాలువల్లో నీటి విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు మాజీ మంత్రి హరిశ్ రావు సూచించారు. ఆదివారం అయన సిద్దిపేటలో మాట్లాడుతూ రంగనాయక సాగర్ రిజర్వాయర్లో 3 టీఎంసీల నీటిని నింపాలన్నారు. కాలువల్లో తుంగ, పిచ్చి గడ్డిని, మట్టిని తొలగించాలని కోరారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాలువల్లోకి నీటిని విడుదల చేయాలన్నారు.



అక్షర విజేత

## కొడవటూర్ రజక కుల పెద్దమనిషి గా మిన్నలాపురం జలంధర్



అక్షర విజేత బచ్చన్నపేట :బచన్నపేట మండలం కోదవటూరు గ్రామం లో రజక కుల పెద్దలు, యువత కలిసి సమిష్టిగా ఏకాభిప్రాయంగా చర్చించుకుని గ్రామంలో రజక కులం అభివృద్ధి పరంగా నడవాలని కాలానికి అనుకూలంగా మార్పు జరగాలని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కుల పెద్ద మనిషిని ఎన్నుకోవడం జరుగుతుంది అని నిర్ణయించుకోవడం జరిగింది ప్రధమంగా రెండు సంవత్సరాలకు కుల పెద్దమనిషిగా మిన్నలాపురం జలంధర్ ను కుల పెద్దమనుషులు, యువత సమిష్టిగా ఎన్నుకోవడం జరిగింది.

## కార్మికుల సమ్మెతో పట్టణంలో చెత్త



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ మునిసిపాలిటీ కాంట్రాక్టు కార్మికులు గత కొన్ని రోజులుగా తమ సమస్యలనుపరిష్కరించాలని సమ్మె చేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులు సమ్మెలో ఉండడంతో పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. పట్టణంలో పలు వీధుల్లో చెత్త చెదారం ఉండడంతో అనారోగ్యాలకు గురవుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెత్త చెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఖమ్మం నగరంలో బోనాల సందడి



అక్షర విజేత ఖమ్మం టౌన్ :- నగరంలోని చర్చి కాంపౌండ్ సర్కిల్ వద్ద ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. శ్రావణ మాస మొదటి ఆదివారం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాల్ని సమర్పించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగుజాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు చుట్టుపక్క నుంచి వచ్చిన భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నా రు.

# బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ కల్పించాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు : జాజుల శ్రీనివాస్**

అక్షర విజేత, నర్సంపేట/ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గ శ్రేణులుబీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని, బీసీ కులగణన చేసి బీసీలకు సత్వర న్యాయం చేయాలని అలాగే పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో



పాటు నియోజకవర్గం నుండి చెన్నూరి రవి ముదిరాజ్, మరుపల వీరస్వామి కురుమ, మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మర్రి క్రాంతి కుమార్ పెరక, కొలిపాక సుధాకర్, సంకటి మల్లయ్య గౌడ్, సాంబరాతి మల్లేశం రజక లు పాల్గొన్నారు.

# షోరూం నూతన భవన ప్రారంభోత్సవం

**హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, కార్యదర్శి జిల్లెల చిన్నారెడ్డి**

అక్షర విజేత,పెబ్బేరు:పెబ్బేరు పట్టణ కేంద్రంలో గాయత్రీ హీరో 2.0 షోరూం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్వేతా ప్రవీణ్ కుమార్ ఆహ్వానం మేరకు ఆదివారం రోజు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, కార్యదర్శి డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో షోరూం బృందానికి శు భాకాంక్షలు తెలియజేసి,విజయవంతంగా ముందుకు నడవాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, రాంపురం సహదేవుడు, జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి,సాయి రెడ్డి,తోమాలపల్లి కృపాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,పాతపల్లి చంద్రశేఖర్,రామయ్య శెట్టి,విజయ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో తుమ్మలూరు యువకులు

**గ్రామ యువకుడు యాదగిరి వారి స్నేహితులతో కలిసి పరిశు భ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సేవా కార్యక్రమం చేపట్టారు**

**తుమ్మలూరు గ్రామ యువకులు, విద్యార్థులు తమవంతు బాధ్యతగా ఆదివారం స్వచ్ఛ తుమ్మలూరు కార్యక్రమం .**

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం మండల్ తుమ్మలూరు గ్రామంలో గ్రామంలోని అంగన్వాడీ-2 కేంద్రంలో పరిసరాలు శు భ్రం చేసి మొక్కలు నాటడం జరిగింది.అలాగే అంగన్వాడీ బిల్డింగ్ కి గ్రామ యువకులు పెయింటింగ్ వేసి చూడటానికి ఆహ్లాదం కలిగించేలా చేయటం జరిగింది.గ్రామ యువకుడు యాదగిరి వారి స్నేహితులతో కలిసి పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుపుతూ ఈ కార్యక్రమం చెప్పటరు,
తుమ్మలూరు గ్రామంలో ఇకనుండి ప్రతి నెలలో ఒకసారి ఈ స్వచ్ఛ తుమ్మలూరు కార్యక్రమాన్ని యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.గ్రామంలోని బడులు, గుడిలు మరియు ఇతర ప్రాంతాలలో స్వచ్ఛ తుమ్మలూరు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామంలోని ప్రజలకి పరిశుభ్రత పట్ల అవగాహనా కల్పిస్తామన్నారు.గ్రామ యువత ఇలాంటి సామజిక కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామంలోని పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకుడు యాదగిరితో పాటు గట్టగల్ల.శ్రీను, ప్రవీణ్, అబ్రార్, సాయిబాబా, సాయిద్, సాజీద్, నవసాయి మరియు ఇతర గ్రామ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మీర్పేట్ అంబేద్కర్ నగర్ లో బోనాల సంబరాలు

**ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి**

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ నగర్ లో బోనాల పండుగ సందర్భంగా ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు %ఓ% తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం చల్లా నరసింహారెడ్డి,కి శాలువాతో సత్కరించారు, చల్లా నరసింహారెడ్డి, మాట్లాడుతూ ముందుగా బోనాల పండుగ శు భాకాంక్షలు, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మీరు తలపెట్టిన ప్రతి పనులను జరగాలని అమ్మవారిని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, కార్పొరేటర్ బైగల బలమని, కాల కుమార్, కే. సంతోష్, సహదేవ్, వై.శ్రీనివాస్,జంగం,జగన్,రాజు,బి.శ్రీనివాస్,సుభాష్ రెడ్డి, మురళి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన హరీశ్ రావు

అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇటీవల గుండె పోటుతో యువకుడు కొడాలి కృష్ణ మరణించారు. వారి కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ధైర్యంగా ఉండాలని అన్నారు. అన్ని విధాలా ఆదుకుంటానని భరోసానిచ్చారు.

అక్షర విజేత

# అహోబిలం మఠం లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

**అక్షర విజేత గద్వాల బ్యూరో** గద్వాల జిల్లా కేంద్రంలోని పెద్ద అగ్రహారం శ్రీ అహోబిలం మఠం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేడుకలో సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయించారు. మహా మంగళహారతి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తమ మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సతీమణి కి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి వేద ఆశీర్వాదం అందించారు. స్వామి వారి ఆశీస్సులతో గద్వాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని దిన దిన అభివృద్ధి చెందాలని స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ రెడ్డి, గోవిందు, ధర్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013-2014 వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా పూర్వ విద్యార్థులు దాదాపు పది సంవత్సరాల తర్వాత ఒకే చోట కలిశారు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ఒకరిని ఒకరు పలుకరించుకున్నారు. వారికి విద్యబుద్దులు నేర్పిన గురువులను పూలమాల వేసి శాలువాతో సత్కారించి జ్ఞపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, సంతోష్ రెడ్డి, బాలరాజు, ఆంజనేయులు, బాలకిషన్, రాజు, శ్రీకాంత్, గౌరీశంకర్ లు హాజరు కాగ పూర్వ విద్యార్థులు సంజు, అఖిల్, నాగరాజు, హరికిషన్, రాజు, కుమారస్వామి, మనీషా, నిర్మల, లావణ్య కళ్యాణి, విజయ, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో రాజకీయంగా

# సగరులు చైతన్యవంతం కావాలి

**పిలుపునిచ్చిన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్**

**అక్షరవిజేత,పాపన్నపేట**స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా సగరులు రాజకీయ చైతన్యం కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల చైతన్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా మాత ఆలయ సమీపంలో జరిగిన మెదక్ జిల్లా సగర సంఘం ఎన్నికల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన సగరులను ఉద్దేశించి శేఖర్ సగర మాట్లాడుతూ రాబోయే గ్రామపంచాయతీ, మండల పరిషత్ ఎన్నికలలో సగరుల చైతన్యాన్ని ప్రదర్శించి రాజకీయంగా ఎదగాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు సముచిత స్థానం కల్పించే రాజకీయ పార్టీలను ఆదరిస్తామని, సగరులను రాజకీయంగా విస్మరించే రాజకీయ పార్టీలను ఓడించడానికి ఏకమవుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగరులను మరింత చైతన్యవంతులను చేసే క్రమంలో అన్ని జిల్లాలలో పాలకవర్గాలను నూతనంగా ఏర్పాటు చేసి సంఘాన్ని పటిష్టపరిచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ సగర, కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, రాష్ట్ర సగర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, రాష్ట్ర నాయకులు రవీందర్ సగర, శ్రీకాంత్ సగర, పోచయ్య సగర,



జిల్లా కోశాధికారి సంధిల సాయిలు సగర, మాజీ జిల్లా అధ్యక్షులు ఓంకార్ సగర, జిల్లాలోని దాదాపు 60 గ్రామాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా సగర సంఘం నూతన కమిటీ

రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర సమక్షంలో మెదక్ జిల్లా సగర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎనికైంది. మెదక్ జిల్లా అధ్యక్షులుగా సందిల సాయిలు సగర, ప్రధాన కార్యదర్శిగా మర్కు నగేష్ సగర, కోశాధికారిగా ధ్యాప బాలకృష్ణ సగర నియామకమయ్యారు.

జిల్ల యువజన సంఘం

మెదక్ జిల్లా సగర సంఘం యువజన విభాగం అధ్యక్షులుగా ఉప్పరి శ్రీనివాస్ సగర, ప్రధానకార్యదర్శిగా వగ్గు శ్రీకాంత్ సగర, కోశాధికారిగా ఉప్పరి సాయిలు సగర నియమితులయ్యారు.

# ఆదివాసి గిరిజనుల ఐక్యత వర్ధిల్లాలి

## గిరిజన లంబాడాల నినాదాలు

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో** మహబూబ్నగర్ పట్టణ కేంద్రంలోని కీర్తి"శేషులు" రామవాత్ పంతు నాయక్ గిరిజన భవన్ లో నిర్వహించినటువంటి 17వ ప్రపంచ గిరిజన దినోత్సవంప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీ పీ సి సి మేనిఫెస్టో సభ్యుడుగాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమానికి హాజరై గిరిజనులు లంబాడా ఎరుకల చెంచు ... తెగలు చేసే ప్రతి పోరాటానికి తన మద్దతు ఉంటుందని గిరిజనుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా తన యొక్క సహాయ సహకారాలు ఉంటాయని గిరిజనులకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని గిరిజనులకు ఎల్లవేళల సహకారం అందిస్తానని చెప్పారు.అదేవిధంగా గిరిజన విద్యార్థి సేవా సంఘం (జి వి ఎస్ ఎస్) నిర్వహించినటువంటి కార్యక్రమంలో ప్రత్యేకంగా కొన్ని డిమాండ్లను కూడా మన గిరిజన ఆత్మీయ బంధువు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ముందుకు పెట్టడం జరిగింది. దాంట్లో ఉండేటువంటి ప్రతి డిమాండ్ ని ప్రభుత్వం దగ్గరికి తీసుకెళ్లి పరిష్కరిస్తా అని మాట ఇవ్వడం జరిగింది



# దేవరపల్లి తాసిల్దారిగా కె రాజ్యలక్ష్మి



**అక్షర విజేత, గోపాలపురం** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం దేవరపల్లి తాసిల్దారు కే రాజ్యలక్ష్మి ఆదివారం బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు ఏలూరు జిల్లా కొయ్యలగూడెం లో పనిచేస్తు బదిలీపై దేవరపల్లి వచ్చారు. దేవరపల్లి తాసిల్దారిగా పనిచేసిన ఒకే ఆచారి. ఏఎస్ఆర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు అప్పటినుండి డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ఇంచార్జ్ తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. తాసిల్దార్ రాజలక్ష్మి కి సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అభయాన్



**అక్షర విజేత నర్సంపేట/**ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఖానపురం మండల కేంద్రం లోని శ్రీ స్వామి వివేకనంద విగ్రహాన్ని శుద్ధిచేసి, పుష్ప గుచ్చలు ఉంచి నివాళు లార్పించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దర్శి జల్లి మధు, సీనియర్ నాయకులు తవుటి రమేష్, లింగ బత్తుల యాకసాయన్న, సమ మల్లారెడ్డి, అటిక కుమారస్వామి, సుధాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఫుడ్ ఇన్స్పెక్టర్ల అరెస్ట్

**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** నగరంలోని ఫుడ్ ఇన్స్పెక్టర్ ల పేరుతో హొటల్ యజమానులను డబ్బుల కోసం బెదిరించిన నలుగురిని రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం అర్బన్ సిఐ భాను ప్రకాష్ ఆదివారం తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన గుగులోతు మోహన్ రావు, బానోతు రామస్వామి సపా వత్ యువరాజ్, అజ్మీరా యువరాజ్ సింగ్ ఈ నలుగురు స్థానిక మమతా రోడ్ లోని హొటల్ కింగ్స్ దర్బార్ లో ఫుడ్ ఇన్స్పెక్టర్ ల పేరిట తనిఖీలు చేసి యజమానిని డబ్బులు డిమాండ్ చేశారు.యజమాని ఫిర్యాదుతో వారిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.



## వివాహ శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం నియోజక వర్గం లో పలు వివాహ శుభకార్యాలు పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. కార్యక్రమంలో,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్ ,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్ గారు,మాజీ సర్పంచ్ లు మంత్రి రాజేష్ ,బండారి లింగం ,దీప్లాల్ ,కాడమోని ప్రభాకర్ ,విద్యాకర్ రెడ్డి ,ఆంజనేయులు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి రోడ్డు పనులను పరిశీలించిన-ఎమ్మెల్యే



**అక్షర విజేత,పెబ్బేరు:**వనపర్తి పెబ్బేరు రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం రోజు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పెబ్బేరు పర్యటనలో భాగంగా నడుస్తున్న పనులలో నాణ్యతను పరిలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో పెబ్బేరు పట్టణంలో రోడ్డు పనులను పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేవెంట వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కిశ్రీనివాస్ గౌడ్,జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ లు వెంకటేష్ సాగర్,సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు,టౌన్ ఉపాధ్యక్షులు రజక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

**అక్షర విజేత /బుట్టాయిగూడెం:-**బుట్టాయిగూడెం మండలం లక్ష్మడుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులను సర్పంచ్ మడకం రామలక్ష్మి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గ్రామాలలో అక్కడక్కడ నీరు నిలిచిపోవడం జరిగిందని అందువల్ల దోమలు పెరిగి మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విజృంభించే అవకాశం ఉంది అని ఆమె అన్నారు. అందువల్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయించడం జరిగిందని గ్రామాలలో ఉన్న వీధులలో ముగ్గు బ్లీచింగ్ చల్లించడం, మలాథిన్ స్ప్రే చేయించడం, రహదారులలో నిలిచిన నీటిని బయటకు పంపడం, సురక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రపరచడం మరియు డ్రైన్ లలో పూడిక తీయించడం మొదలైన అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. వీధి దీపాలను పునరుద్ధరిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. మరో రెండు మూడు రోజులలో పంచాయితీ పరిధిలో ఉన్న అన్ని వీధి దీపాలు వెలిగేటట్లు చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది మరియు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# విద్యార్థుల హాస్టల్స్ పై పర్యవేక్షణ ఏది?





**సమస్యల నిలయంగా వసతి గృహాలు**
**పడకేసిన పారిశుధ్యం వ్యర్ధాలతో దుర్వాసన**
**సతమతమవుతున్న విద్యార్థిని విద్యార్థులు**
**పట్టింపు ఏదని తల్లిదండ్రుల మండిపాటు**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర పరిధిలోని ఉన్న పలు హాస్టల్ పై పర్యవేక్షణ కొరవడినట్లుగా తెలుస్తోంది. ఇందుకు నిదర్శనం జిల్లా కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న ఎస్సీ హాస్టల్ నిలుస్తుందని పలువురు వ్యాఖ్యానించడం గమనార్హం.

హాస్టల్స్ పై ఎంతో నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థులను వసతి గృహాలకు పంపిస్తే వారి యోగక్షేమాలపై కొంత మంది వార్డెన్లు దృష్టి సారించలేకపోతున్నారన్న ప్రచారం జరగడం విచారకరం. రెండు హాస్టళ్లకు అసిస్టెంట్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ అధికారి ఇన్చార్జిగా ఉన్న జిల్లా కేంద్రంలోని ఎస్సీ ఎస్టీ హాస్టల్స్ పరిశుభ్రంగా ఉన్నాయని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ ఆరోపించడం గమనార్హం. ముఖ్యంగా కొత్తగూడెం తాసిల్దార్ కార్యాలయం పక్కన హాస్టల్ అధ్వానంగా ఉండడం విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళన కలిగిస్తుంది. హాస్టల్స్ చెత్తాచెదారంతో ఉండడం ఏమిటని పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అసలే వర్షాకాలం కావడంతో విద్యార్థుల ఆరోగ్యంతో చలగాటం ఎందుకు ఆడుతున్నారని కొంతమంది నిర్లక్ష్యంగా ఉండే వార్డెన్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**హాస్టల్స్ శుభ్రంగా ఉంచకపోతే ఆందోళన...**

భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ శుభ్రంగా ఉండకపోతే ఆందోళన నిర్వహిస్తామని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ హెచ్చరించడం జరిగింది. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల వసతి గృహాలు అపరిశుభ్రతకు నిలయంగా నిలుస్తున్నాయని మండిపడ్డారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ఆయా హాస్టల్స్ వార్డెన్ అప్రమత్తమై వసతిగృహాలన్నీ శుభ్రతతో కనిపించే విధంగా చూసుకోవాలని లేకుంటే పోరుబాట తప్పదని శివశంకర్ హెచ్చరించారు.





### ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి

# యువతిని పెళ్లి చేసుకోమని బెదిరింపులు,

**అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్బ్యూరో**ఒంటరిగా ఉన్న యువతీ ఇంట్లోకి నిందితుడు అక్రమంగా ప్రవేశించి తమనే పెళ్లి చేసుకోవాలని లేదంటే చంపేస్తానని బెదిరించి యువతి ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన కేసులో నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు 12000/- రూపాయాల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ అసిస్టెన్స్ సెషన్స్ కోర్టు గద్వాల్ మేజిస్ట్రేట్ శ్రీమతి గంటా కవిత తీర్పు వెల్లడించారు.కేసు వివరాలు:



గద్వాల్ మండలము నది అగ్రహారానికి చెందిన యువత తేది 05/12/2020 గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి తేది 02.12.2020 నాడు గ్రామంలో యువతీ తన ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి మధ్యహ్నాం సమయంలో బోయ కృష్ణ వెంకట్రములు, వయస్సు - 27 సం “లు, అను వ్యక్తి ఇంటిలోనికి వచ్చి నువ్వు నన్ను పెళ్లి చేసుకొవాలి లేకుంటే నిన్ను చంపివేస్తాను . నీకు ఇష్టం ఉన్నా లేక పోయినా నన్నే పెళ్లి చేసుకోవాలి అని బెదిరిస్తూ ఇంటి తలుపులు వేయగా యువతి అరుస్తూ తలుపులూ తీసేందుకు ప్రయత్నించగా తియ్యనియ్యలేదు, కొద్దిసేపటికి యువతీ తల్లి పొలం పనుల నుండి మధ్యాహ్నం బోజనానికి ఇంటికి వచ్చి తలుపు తెరిచి ఎందుకు గడే పెట్టినావు అని నిందితుడిని ప్రశ్నించగా మీ అమ్మాయి నీ నాకే ఇచ్చి పెళ్లి చేయ్యాలి, ఎప్పటికైనా మీ అమ్మయి నీ పెళ్లి చేసుకునేది నేనే అంటు ఇంటి నుండి పారిపొయ్యాడు .ఈ విషయం ఎవరకైనా చెప్పితే మా కుటు%శీ%బ పరువు పోతుందని దరఖాస్తు ఇచ్చుటకు ఆలస్యమైనదనీ పిర్యాదు ఇవ్వాగ ఇట్టి పిర్యాదు పై పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన పోలీస్ అధికారులు నిందితుడు అక్రమంగా యువతి ఇంట్లోకి వచ్చి పెళ్లి చేసుకోవాలని బెదిరించిన విషయం నిజమేనని తేలడం తో గద్వాల్ టౌన్ పోలీసులు క్రైమ్ నం 289/2020 యు ఎస్ 452,354,506 ఐ పి సిగా కేసు నమోదు చెయ్యడం జరిగింది.(రెండు రోజుల తరువాత తన కుటుంబం పరువు పోయిందని యువతి పొలం దగ్గర చెట్టూ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది- 306 ఐ పి సి సెక్షన్ క్రింద కూడా కేసు నమోదు అయినది)

అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ చెయ్యడం జరిగింది. తదుపరి విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది.

జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస రావు ఐ పీ ఎస్ ఆదేశానుసారం కోర్టులో కేసు ట్రయల్ సమయంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె.గుణ శేఖర్ పర్యవేక్షణలో , డి. ఎస్పీ సత్యనారాయణ సూచనలతో , గద్వాల్ సి . ఐ బీమ్ కుమార్ , టౌన్ ఎస్సై శ్రీనివాస్ కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది.ప్రిన్సిపల్ అసిస్టెన్స్ సెషన్స్ కోర్టు గద్వాల్ మేజిస్ట్రేట్ శ్రీమతి గంటా కవిత ఇరువురి వాదనలు విన్నా తరవాత నిందితుడు బోయ కృష్ణ వెంకట్రాములు , వయస్సు -27 సం “లు, అర్/ఓ నది అగ్రహారం కు 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు 12000/- రూపాయాల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.నేరస్థుడికి జైలు శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మణ స్వామి, విచారణ అధికారులు హరి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్,కోర్టు కానిస్టేబుల్ లు శివ కుమార్, తిప్పన్న , లైసన్ అధికారి లక్ష్మణ్ లు కృషి చేసినందున ఎస్పీ గారు అభినందించారు. సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ మహిళల పై ఏలాంటి నేరాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని, మహిళల రక్షణకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆనేక చర్యలు చెప్పట్టడం జరిగిందనీ, వల రక్షణకు షి టీమ్స్ ఎల్లప్పుడూ పని చేస్తున్నాయని, నేరం చేసిన కి న్యాయ స్థానం లో శిక్ష తప్పదు అనేందుకు మెజిస్ట్రేట్ ఇచ్చిన మంచి తీర్పు అందుకు సాక్ష్యం అని అన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## మాజీ మంత్రి మల్లారెడ్డి యూనివర్సిటీలో ఉద్రికత్త.. ఫర్నీచర్ ధ్వంసం.

(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :బీఆర్ఎస్ మాజీ మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో శనివారం ఉద్రిక్తత నెలకొంది. రెండు రోజుల కిందట ఒక విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఎన్,ఎస్,యూ,ఐ, ఏబీవీపీ, విద్యార్థి సంఘాలు కాలేజీలోకి ప్రవేశించి నిరసనలు తెలిపారు.



విద్యార్థి మరణంపై కాలేజీ యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ ఫర్నీచర్, అద్దాలు ధ్వంసం చేశారు. తరగతులు బహిష్కరించిన విద్యార్థులు తరగతులను బహిష్కరించి మైదానంలో బైఠాయించారు. విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాలేజీ వద్దకు చేరుకున్న పేట్ బాషీరాబాద్ పోలీసులు విద్యార్థి సంఘ నేతలను మందలించే ప్రయత్నం చేశారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

మల్లారెడ్డి కళాశాలలో ఇది రెండో సంఘటన

గతంలో కూడా లేడీ విద్యార్థిని మల్లారెడ్డి కళాశాలలో అనుమానాస్పదంగా చనిపోతే కూడా విద్యార్థిని ఎలా చనిపోయింది.? ఆ విద్యార్థి యొక్క ఆత్మహత్యకు కారకులు ఎవరనేది ఇంత వరకు బయటకు రాకుండా కాలేజ్, మరో వైపు పోలీస్ యంత్రంగా గుట్టు చప్పుడు కాకుండా వివరాలను గోప్యంగా దాచారు.

ఇంకా ఎన్ని హత్యలు రహస్యంగా దాచుతారు.. మల్లారెడ్డి!?

గతంలో కూడా ఒక లేడీ విద్యార్థిని మల్లారెడ్డి యూనివర్సిటీ కళాశాలలో అనుమానాస్పదంగా ఇదే మాదిరిగా చనిపోయిన విషయాన్ని గోప్యంగా దాచారు. ఆ విద్యార్థిని యొక్క మరణానికి



కారణమైన విషయాలను కానీ అనుమానాస్పదంగా చనిపోతే ఆ విద్యార్థిని యొక్క మరణానికి కారకులు ఎవరనేది ఇంత వరకు బయటకు పోలీస్ యంత్రంగా బయటకు తీసుకు రాకపోవడం వెనుక రహస్యం ఏమిటి.!?

ఇంకా ఎంత మంది విద్యార్థుల పోయాక ప్రభుత్వం అధికారికంగా చర్యలు తికుంటుంది!?

ఒక్క సంవ్సరంలోనే ఇద్దరు విద్యర్థులు అనుమానాస్పదంగానే మృత్తి చెందిన సంఘటన విద్యార్థి సంఘాలకు, ప్రజలకు తెలుసు అస్సలు మల్లారెడ్డి యూనివర్సిటీ కళాశాలలోనే విద్యార్థులు ఎందుకు అనుమానాస్పదంగా చనిపోతున్నారు. అనే విషయం పై ప్రజలు, విద్యార్థి సంఘాలు సాంఘిక సంక్షేమ సంఘాలు ప్రశ్నల వర్షాలతో మాజీ మంత్రి మల్లారెడ్డిపై మండి పడుతున్నారు.

మరో సారి మల్లారెడ్డి యూనివర్సిటీ కళాశాలలో ఎ విద్యార్థి ఆత్మ హత్య చేసుకుంటే మరిణామానాలు తీవ్రంగా ఉంటాయి

మరో సారి మల్లారెడ్డి యూనివర్సిటీ కళాశాలలో ఏ ఒక్క విద్యార్థిని, విద్యార్థి కానీ ఆత్మ హత్య చేసుకుంటే సహించేది లేదని విద్యార్థి సంఘాలు, ప్రజలు మండి పడుతున్నారు. ఎందుకు అనగా మల్లారెడ్డి యూనివర్సిటీ కళాశాలలో చదువుకునే తోటి విద్యార్థులకే రక్షణ కల్పించలేక పోలీస్ వ్యవస్థ, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు ఉండి ఉపయోగం లేదని ప్రజలు అగ్రహామోతో ఉన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన హార్ ఘర్ తీరంగా కార్యక్రమంలో పాల్గొన్నా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో భారతీయ జనతా పార్టీ నర్వ మండల శాఖ ఆధ్వర్యంలో మక్తల్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి సమక్షంలో జాతీయ అధ్యక్షుడు జె పి నడ్డా ఆదేశానుసారం ,ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచనమేరకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవని పురస్కరించుకొని చేపట్టిన హర్-ఘర్-తిరంగా కార్యక్రమం లో బాగంగా సమరయోధుల విగ్రహాలను శుభ్రపరచి పూల మాలలతో వారి విగ్రహాలను సన్మానించి నాడు చేసిన పోరాటాల ఫలితంగా నేడు మనము అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాని మనం ఇంత ధైర్యంగా ఉండగలుగుతునాం అని తెలియపరుస్తూ అదేవిధంగా రిటైర్డు ఆర్మీ సైనికులకు వారి త్యాగాలకు గుర్తుగా పాతర్ చెడ్ గ్రామానికి చెందిన ఆర్మీ హన్మంతు, నర్వ గ్రామానికి చెందిన ఆర్మీ చెన్నప్ప, ఆరె రఘు ని శాలువాలు పూలమాలలతో సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో పి ఏ సీ ఎస్ మాజీ చైర్మన్ గవినోళ్ళ లక్ష్మారెడ్డి , నర్వ గ్రామ మాజీ సర్పంచ్ వేంకటేశ్వర్ రావు , బీజేపీ నర్వ మండల కన్వీనర్ కుర్వ సత్యం , బి జె వై ఎమ్ జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి , ఏం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటన్న , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ , నరేందర్ , విజయ్ రాం, యాదవ రెడ్డి, ఆంజనేయులు , అశోక్ గౌడ్ , హసన్ , భరత్ , నరేష్ శెట్టి , శ్రీను , ఆంజనేయులు , కురుమూర్తి , పేరూర్ కిష్టారెడ్డి ,రమేష్ ,సుధాకర్ రెడ్డి , వెంకట్ రెడ్డి ,సాకలి బుచ్చన్న , పి.వెంకటేష్ ,రాంరెడ్డి ,కృష్ణయ్య , శ్రీనివాస్ రెడ్డి ,అధిక సంఖ్యలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## ప్రమాదకరంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల బోర్డ్

### జడ్పీహెచ్ఎస్ పాఠశాల చైర్మన్ నిర్లక్ష్యం

అక్షర విజేత వీపనగండ్ల:వీపనగండ్ల మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల బోర్డ్ స్థితిలవస్థలో ప్రజలకు దర్శనమిస్తుంది. జడ్పీహెచ్ఎస్ పాఠశాల చైర్మన్ కు మాత్రం కనబడటం లేదు. పాఠశాలకు వెళ్లేటువంటి విద్యార్థులకు ప్రమాదకరంగా మారిందని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చేపడుతున్న గుత్తాదారులు మాత్రం బిల్లుల కోసం ఎదురుచూపులు ఉంటాయి. కానీ ప్రమాదకరంగా ఉన్నటువంటి పాఠశాల బోర్డు మరమతు చేయించి విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా చూసే విధంగా మాత్రం చూడట్లేదని ప్రజలు మండిపడుతున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ఏఈలు




మాత్రం కమిషన్ల కోసం బిల్లులు చేస్తారు. పనులు ఎంతవరకు పూర్తయినయని పాఠశాలలను సందర్శించి చూడకుండానే బిల్లులు శాంక్షన్ చేస్తున్నారని విమర్శలకు దారితీస్తున్నాయి. కాబట్టి స్థితిలవస్థలో ఉన్నటువంటి పాఠశాల బోర్డును మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తాటి బేబికి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస్ నివాళి




అక్షర విజేత తల్లాడ: తల్లాడ మండలం బాలపేట గ్రామంలో తాటి బేబీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆమె దశదిన కార్యక్రమం వారి స్వగృహం బాలపేట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని బేబీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## తాండ్ర వినోద్ రావుని కలిసిన తల్లాడ బిజెపి నాయకులు.



అక్షర విజేత తల్లాడ:ఖమ్మం జిల్లా తల్లాడ బిజెపి నాయకులు ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావుని హైదరాబాదులోని వారి గృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, తల్లాడ మండల బిజెపి ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్, మోర్చ మండల ప్రధాన కార్యదర్శి చల్లా నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యల గురించి తాండ్ర వినోద రావు దృష్టికి తీసుకెళ్లారు. పలు సమస్యలు పై సంబంధిత వారితో మాట్లాడి సమస్యలు త్వరగా పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ బలోపేతం సర్పంచ్ స్థానాలు గెలుపు పై సుదీర్ఘ చర్చలు జరిపారు. మండలంలో బిజెపి పార్టీని మరింత అభివృద్ధి పరంగా నడిపించాలని పార్టీ అభివృద్ధికి పలు సూచనలు చేశారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో లక్ష్మీపురం మాజీ సర్పంచ్.

అక్షర విజేత తల్లాడ:సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలను ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నేత బండి బాలశౌరి ఎమ్మెల్యేకు 200 నోట్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, సిలివేరు సైదులు, రామాంజనేయులు, గుర్రాల రామకృష్ణారెడ్డి, శీలం అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

# శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో ఓ వ్యక్తి వింత ప్రవర్తన.. అనుమానం వచ్చి చెక్ చేయగా






**అక్షర విజేత రాజేంద్రనగర్** అధికారుల కళ్లు గప్పి స్మగ్లర్ల ఇల్లీగల్ దందా అంతర్జాతీయ మార్కెట్లో జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో విదేశాల్లో చవకగా దొరికే బంగారాన్ని వివిధ మార్గాల్లో స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేటుగాళ్లు నానాపాట్లు పడుతున్నారు.తాజాగా బంగారాన్ని తీసుకొచ్చేందుకు యత్నించిన ఓ వ్యక్తిని ఎయిర్ ఫోర్టు అధికారులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా షూలో దాదాపు ఒకటిన్నర కేజీల బంగారాన్ని దాచేశాడు. అయితే అతగాడి నడక, వ్యవహారంలో ఏదో తేడా కొట్టింది. ఇదే విషయం పసిగట్టిన అధికారులు క్షుణ్ణంగా పరిశీలించగా అసలు బండారం బయటపడింది. ఈ సంఘటన శంషాబాద్ లోని రాజీవ్‌ంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..దుబాయ్ నుంచి హైదరాబాద్ కు విమానంలో వచ్చిన ఓ వ్యక్తిని శంషాబాద్లోని రాజీవ్‌ంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆరిజిఐఎ)లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) హైదరాబాద్ జోనల్ యూనిట్ అరెస్టు చేసింది. ఈకె-528 విమానంలో అంతర్జాతీయ అరైవల్ హాల్ నుంచి శంషాబాద్ కు వచ్చిన సదరు ప్రయాణికుడి బూట్లు, వీపుకు తగిలించుకునే సామాన్ల బ్యాగ్ను అధికారులు స్కాన్ చేయగా దాదాపు కిలోన్నర బంగారం బయటపడింది.బ్యాటరీ ఆకారంలో ఉన్న రెండు పసుపు రంగు పెద్ద మెటల్ బార్లు నిందితుడి ఎడమ కాలి షూలో, బ్యాక్ ప్యాంక్ బ్యాగ్లో దాచాడు. అలాగే పసుపు రంగులో ఉన్న ఓ మెటల్ గొలుసును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 1390.850 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1,06 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు అంచనా వేస్తున్నారు. కస్టమ్స్ యాక్ట్ 1962 నిబంధనల ప్రకారం నిందితుడిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాగమయి జన్మదిన వేడుక.



అక్షర విజేత తల్లాడ:ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణంలో ఆదివారం సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. స్థానిక వాలీబాల్ ప్రాంగణం నందు తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుక నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రంగారెడ్డి మైసమ్మ కాడ పనిచేయని బోరింగ్



మైసమ్మ కాడికి వచ్చిన భక్తులు నీళ్ల కోసం ఇబ్బందులు

**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలోని అమ్మాయిపల్లి సమీపంలో ఉన్నటువంటి రంగారెడ్డి మైసమ్మ బోరింగ్ పని చేయక మైసమ్మ కాడికి వెళ్లినటువంటి భక్తులు బావుల చుట్టూ తిరుగుతూ అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని భక్తులు చెప్పుకొస్తున్నారు. కాబట్టి ప్రతివారం మైసమ్మ కాడికి భారీ ఎత్తున భక్తులు వెళ్తారు.కాబట్టి అధికారులు వెంటనే స్పందించి పనిచేయని బోరింగ్ ను రిపేరు చేయించి భక్తులకు ప్రతివారం నీళ్ల వసతి ఉండే విధంగా సహకరించాలని కోరుతున్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను సన్మానించినతక్కల్లపల్లి

అక్షర విజేత నర్సంపేట నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఖానాపురం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి ని సన్మానించిన నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు ఇట్టి కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్ది శ్రీనువాస్ అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకయ్యఎస్ సీ సెల్ మండల అధ్యక్షులు జాడి అచ్యుతం మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు ఎస్ సి సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు జాడి వెంకటేష్ మహిళ నాయకురాలు జాడి సరోజ పేండ్లి రాజు కొట్టెం నర్సయ్య నాగేశ్వర్రావు బానోత్ మల్లేష్ బానోత్ విజయ్ జోగ దేవేందర్ వేంపల్లి నర్సయ్య రవి ఈరుప వీరాస్వామి గట్టి రవీందర్ తదితరులుపాల్గొనరు



# ఖమ్మం గోల్డ్, సిల్వర్ జ్యుయ లర్స్ అసోసియేషన్ నూతన బిల్డింగ్ ని ప్రారంభించిన తుమ్మల నాగేశ్వరరావు

విశిష్ట అతిథులు మేయర్ పూనుకొల్లు నీరజ,

బాలగంగాధర తిలక్, క మర్తపు మురళి

ముఖ్య అతిథులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, చిన్ని కృష్ణారావు చాంబర్ ఆఫ్ కామర్స్, ఖమ్మం శాఖ

ఆహ్వానించిన వారు బందు సూర్యం,

నకిరేకంటి రాధాకృష్ణ అధ్యక్ష కార్యదర్శులు.



**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**-ఈరోజు ఉదయం ఎనిమిది గంటలకు స్థానిక వాసవి నగర్ లో వాసవి గార్డెన్స్ ఎదురుగా ఖమ్మం గోల్డ్ అండ్ సిల్వర్ జువెలర్స్ అసోసియేషన్ వారి నూతన ఆఫీస్ బిల్లింగ్ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది,ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమం లో మంత్రిమాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మీకు వ్యాపారస్తులకి ఎటువంటి ఇబ్బంది రాకుండా మిమ్మల్ని చక్కగా వ్యాపారం చేసుకోవడానికి స్వేచ్ఛ వాతావరణం కల్పిస్తుంది అని తెలియ చేశారు. అంతే కాకుండా ఖమ్మం పట్టణం అభివృద్ధి మీరు కోరుకున్న రీతిలో చేయడానికి నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలియజేశారు... ముఖ్య అతిథిలగ్నా పాల్గొన్నవారు.. మేయర్ పునుకొల్లు నీరజ గారు, నగర ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల గంగాధర్ తీలక్, కమర్తపు మురళీ, మిక్కిలినేని నరేందర్ , కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్ రావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్నికృష్ణ రావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, వైస్ ప్రెసిడెంట్ జి వై నరేష్ గారు, ట్రెజరర్ తల్లాడ రమేష్ గారు సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య మరియు బాలసాని లక్ష్మీనారాయణ గారు తదితర పెద్దలు పట్టణ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం నిర్వహించినవారు అధ్యక్షులు బంధు సూర్యం గారు, కార్యదర్శి నకిరికంటి రాధాకృష్ణ సతీష్ గారు, ఈసీ మెంబర్లు గడ్డం శ్రీనివాస్ రావు, కొంకిమల్ల వేణు గోపాల్, బుర్లె లక్ష్మీ నారాయణ,సదానంద చారీ , యక్కల సుధాకర్, గట్ల సత్యం, మేకల నాగేశ్వర్ రావు, పెరం వీరభద్రమ్, రాయపూడి జయరాం, యడంకంటి రామారావు. ఈ బిల్డింగ్ నిర్మాణమునకు సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు.

# మైనర్ బాలులకు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠినమైన చర్య

స్థానిక ఎస్సై నందికర్ పిల్లల తల్లిదండ్రులకు హెచ్చరిక



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం నాడు స్థానిక ఎస్సై నందికర్ పత్రికా విలేకరులకు యువత నడుపుతున్నటువంటి వాహనాలపై సమావేశాన్ని నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం ప్రజలకు మరియు వివిధ గ్రామాల ప్రజలకు విద్యావంతులకు,యువతకు అన్ని పార్టీల నాయకులకు తెలియజేయడమేమనగా గత కొంతకాలం నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అంటూ వాహనదారులకు తెలియపరిచాము. కానీ ఎవరు కూడా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా త్రిబుల్ రైడింగ్,మైనర్లు వాహనాలు నడపడం, అతివేగంగా అజాగ్రత్తగా వెళ్లడం కనీసం అవగాహన లేకుండా వాహనాలను నడిపి రోడ్డుపై ప్రమాదాలకు గురి అవుతున్నారు.కావున లైసెన్స్ లేకుండా,ముందు,వెనకాల నెంబర్ ప్లేట్,త్రిబుల్ రైడింగ్,మొబైల్ రీడింగ్,అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నందికర్ ప్రజలకు హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్స్,హోంగార్డ్ తదితరులు పాల్గొన్నారు.

## శాకాహారులుగా మారాలని బాలాజీ పిరమిడ్ శాఖాహార ర్యాలీ

అక్షర విజేత మల్యాల కొండగట్టుబాలాజీ పిరమిడ్ ధ్యాన కేంద్రం వారి ఆధ్వర్యంలో ఆదివారం మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు శాకాహారా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్




సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ మాంసాహారం వీడి శాఖాహారులుగా మారి పాప కర్మ నుండి తప్పించుకొని అహింసా పరమో ధర్మః అనే పద్ధతిలో జీవన విధానాన్ని ప్రజలు కొనసాగించాలని సూచించారు.దైవత్వం నిండిన ఏ దేవత రూపం కూడా రక్తాన్ని ఇష్టపడదని,కనుక దేవతల పేరు మీద జరిపే జంతుబలులు అన్నవి అనాగరిక మూర? ఆచారాలు మరి మూఢవిశ్వాసాలు అని,మనం చేసే పాపాలే కర్మ రూపంలో మరుజన్మలో విధిగా అనుభవించాల్సి వస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ మూర్తి, సీనియర్ పిరమిడ్ మాస్టర్ ముక్క సత్యనారాయణ, ఆలకుంట లక్ష్మణ్,బాలాజీ పిరమిడ్ ధ్యాన కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

## మండల పద్మశాలి సంఘానికి స్థలం కేటాయించాలి

ఎమ్మెల్యే సత్యం కు వినతిపత్రం



అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండల పద్మశాలి సంఘానికి ముత్యంపేట గ్రామ శివారులోని మల్యాల ఎక్స్ రోడ్ సమీపంలో గల వరద కాలువ ప్రభుత్వ స్థలం సర్వే నెంబరు 595 లో గల 40 గుంటల స్థలాన్ని మండల పద్మశాలి సంఘనికి కేటాయించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ఆదివారం వినతిపత్రం అందజేశారు.సంఘ సభ్యుల అభివృద్ధికి తోడ్పడిన వారు అయితారని ఆ లేఖలో పేర్కొన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సానుకూలంగా స్పందించినట్లు పద్మశాలి మండల సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దారం ఆదిరెడ్డి,అల్లూరి రాజేశ్వర్ రెడ్డి,జనగం రాములు,బొమ్మకంటి గంగాధర్,కస్తూరి విశ్వనాథం,పెంట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర వినోద్ రావుని కలిసిన తల్లాడ బిజెపి నాయకులు.

తల్లాడ:ఖమ్మం జిల్లా తల్లాడ బిజెపి నాయకులు ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావుని హైదరాబాదులోని వారి గృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, తల్లాడ మండల బిజెపి ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్, మోర్చ మండల ప్రధాన కార్యదర్శి చల్లా నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యల గురించి తాండ్ర వినోద రావు దృష్టికి తీసుకెళ్లారు. పలు సమస్యలు పై సంబంధిత వారితో మాట్లాడి సమస్యలు త్వరగా పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ బలోపేతం సర్పంచ్ స్థానాలు గెలుపు పై సుదీర్ఘ చర్చలు జరిపారు. మండలంలో బిజెపి పార్టీని మరింత అభివృద్ధి పరంగా నడిపించాలని పార్టీ అభివృద్ధికి పలు సూచనలు చేశారు.

# రైతులకు గుండెకాయ సీతారామ ఎత్తిపోతల పథకం

15న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా

రెండు మూడు పంప్ హౌస్ ల ప్రారంభోత్సవ

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై నిర్లక్ష్యం

మండిపడ్డ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

రెండవ పంప్ హౌస్ ట్రయల్ రన్ సక్సెస్



అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:రైతులకు గుండెకాయ సీతారామ ఎత్తిపోతల పథకమని నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసగూడెంలో నిర్మించిన రెండవ పంప్ హౌస్ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని ఆదివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ హౌసింగ్ సమాచారం పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఇది చారిత్రాత్మక రోజు అని ఎన్నో దశాబ్దాల నుండి గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొన్ని లక్షల ఎకరాలలో పారటానికి ఇది ముందు అడుగుగా భావిస్తున్నానని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తక్కువ ఖర్చుతో నీరు అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళు న్నామని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలు కాలంలో 35 లక్షల కొత్త ఆయకట్టుకు నీరు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రుల ముఖ్య లక్ష్యం అని తెలిపారు. దీనిలో భాగంగానే సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ట్రైలర్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా రెండు మూడు పంప్ హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదే రోజు వైరాలో నిర్వహించే బహిరంగ సభలో రైతు రుణమాఫీకి సంబంధించి రెండు లక్షల రూపాయలు రైతు రుణాలు రైతులకు చెక్కులు అందించే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదని అనేక ఆటంకాలు ఉన్నప్పటికీ తమ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి గోదావరి జలాల నుండి 67 టీఎంసీల నీరును సీతారామ ప్రాజెక్టుకు కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

రైతులకు వరం ఎత్తిపోతల పథకం: మంత్రి తుమ్మల...

రైతులకు వరం సీతారామ ఎత్తిపోతల పథకం అని వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో గోదావరి జలాలను ఉపయోగించాలని ఉద్దేశంతో 2017న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన నిర్వహించామని తెలిపారు. మొదటి ఐదు సంవత్సరాలు పని పనులు బాగానే నడిచిన తరువాతే ఐదు సంవత్సరాలు నత్త నడకన సాగాయని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా కొత్తూరు ఆర్కే రంగాపురం పూసుగూడెం మూడు పంప్ హౌస్ ల ద్వారా గోదావరి జలాలను 104 కిలోమీటర్ల వరకు తీసుకువెళ్ల గలిగాం అని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 9.8 కిలోమీటర్ల దగ్గర మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మల చెరువుకి పనులు జరుగుతున్నాయని దానికి కొంత భూసేకరణ కెనాల్ పనులు పూర్తి చేస్తే అక్కడ సుమారు 15,795 ఎకరాలకు అశ్వాపురం మండలంలో సాగులోకి వస్తుందని తెలిపారు. 74వ కిలోమీటర్ వద్ద 38 వేల ఎకరాలకు సాగునీరు దించే అవకాశం ఉందని, దీనికి కూడా భూసేకరణ పూర్తి చేస్తే ఈ సంవత్సరం వచ్చే సీజన్ కల్లా పూర్తి చేస్తే సాగులోకి వస్తుందని తెలిపారు. 74 కిలోమీటర్ల నుంచి 98వ కిలోమీటర్ వరకు రెండవ ప్యాకేజీ లో 34 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని 380 కోట్లు ఖర్చు పెట్టాలని దీనికిగాను త్వరగా భూసేకరణ టెండర్లు పూర్తి చేయడం ద్వారా పైభాగానికి సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. 102 కిలోమీటర్ల వద్ద రాజీవ్ లింకు కెనాల్ ను ముఖ్యమంత్రి ఇరిగేషన్ మంత్రి తర్వాత మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అది కేవలం సాగర్ కు నీరు ఇబ్బంది వచ్చినప్పుడు గోదావరి జలాలను వాడుకోవడానికి ఉపయోగపడుతుందని ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో లక్ష ఇరవై వేల ఎకరాల పైన మీడియం ప్రాజెక్ట్ లైన వైరా లంకసాగర్ నాగార్జునసాగర్ ఆయకట్టులకు నీరు ఇవ్వచ్చు అని మంత్రి తెలిపారు.

ప్రజల రైతుల చిరకాల వాంఛ నెరవేరింది: మంత్రి పొంగులేటి...

ప్రజల రైతుల చిరకాల వాంఛ నెరవేరిందని

రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు రెండు మూడు లిఫ్ట్ పంపుల ట్రైలర్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. జలయజ్ఞంలో భాగంగా నాడు దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దాన్ని గత ప్రభుత్వం రిలీజ్ అయిన పేరుతో సుమారు తొమ్మిది రెట్ల అధిక వ్యయం18 వేలకోట్లతో మొదలుపెట్టి దానికి తల తోక రెండు తెలియకుండా అక్కడ ఒక గుంట ఇక్కడ ఒక గుంట తొవ్వుకుంటూ పోతే ఈ ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత వాటి అన్నింటినీ సరిచేసి దీనిలో మొదటి ప్రాధాన్యత దేనికి ఇస్తే బాగుంటుందని సుమారు 8000 కోట్ల పైన గత ప్రభుత్వం నిరుపేయోగంగా ఖర్చు పెట్టిన ప్రజల డబ్బును ప్రజలకు ఉపయోగపడే విధంగా సరిచేసి రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. పినపాక, అశ్వరావుపేట, సత్తుపల్లి, మధిర, వైరా, పాలేరు, ఖమ్మం నియోజకవర్గంలోని ఒక మండలం ఈ ప్రాంతాలన్నింటికీ ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేవలం భద్రాచలం ఇల్లందు నియోజకవర్గాలకు సాగునీరు అందేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ భూసేకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి వచ్చే సీజన్ కల్లా సాగునీరు అందించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వల శ్రీనివాస్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాహుల్ బొజ్జ నీటిపారుదుల శాఖ సెక్రెటరీ, ప్రశాంత్ జీవన్ పాటిల్ స్పెషల్ సెక్రటరీ నీటిపారుదల శాఖ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, ఎస్పీ కొత్తగూడెం ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్పీ భద్రాచలం వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

1999 బ్యాచ్ పదోవ తరగతి విద్యార్థుల

సిల్వర్ జూబ్లీ వేడుకలు

గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు



అక్షర విజేత రాజేంద్రనగర్1999 బ్యాచ్ పదోవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.సిల్వర్ జూబ్లీ వేడుక జరుపుకున్న రాజేంద్రనగర్ మండలంకృషి హైస్కూల్ ఉన్నత పాఠశాల 1999 బ్యాచ్ పదోవ తరగతి విద్యార్థులు చాలా ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి టీచర్, లలిత టీచర్, కమలా టీచర్ పావని టీచర్,ఉపేంద్ర సార్ విజయభాస్కర్ రెడ్డి సార్ అబ్దుల్ సార్,అలాగే పూర్వ విద్యార్థులు 1999 బ్యాచ్ అందరు కూడా దాదాపు 50 మంది పూర్వ విద్యార్థి విద్యార్థినీలతో కలిసి ఘనంగా ఉపాధ్యాయులను సన్మానించారు. విదేశాలలో ఉన్న పూర్వ విద్యార్థులతో కూడా లైవ్ స్ట్రీమింగ్ పెట్టి వీడియో రికార్డులను కార్యక్రమంలో అందరితో అభిప్రాయాలలో పంచుకున్నారు.అలాగే స్కూలుకి సంబంధించి అవసరాలు ఉన్నాయో కంప్యూటర్ తో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఘనంగా ప్రారంభమైన డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** దేశంలో 60 శాతం గా ఉన్న యువశక్తిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావు అన్నారు. క్లాసులో ప్రారంభ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు, గుజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మీడియం బాబురావు మాట్లాడుతూ పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, పెట్టుబడుదారి సమాజం చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించకుండా చీల్చి వాళ్ళ ఐక్యతను దెబ్బతిస్తాయని ఆయన అన్నారు. భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు స్థానిక సత్తెనపల్లి రామకృష్ణ భవనంలో ఈరోజు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా క్లాసుల ప్రారంభ సూచిక డివైఎఫ్ఐ పథకాన్ని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రారంభ సభ జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రభాకర్ అధ్యక్షతన జరగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మతోన్మాద పెట్టుబాగారి సమాజం ఆనందిస్తున్న విధానాలు ప్రత్యేకంగా యువత ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. దేశంలో యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారని, ఉద్యోగం ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తారని, దీనివలన అభివృద్ధిలో వెనుక పడుతుందని ఆయన అన్నారు.ఒలంపిక్స్ లో చూసుకుందాం మన పరిస్థితి అంతే ఉందని వారు అన్నారు. పెట్టుబడిదారీ సమాజం ప్రజలను మీధ్యలో ఉంచుతుందని, స్వేచ్ఛ ఉన్నట్లుగా కనిపిస్తుందని కానీ




స్వేచ్ఛ ఉండదని ఆయన అన్నారు.ఈ పెట్టుబడిదారీ సమాజ విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులు యువతకు ఉపయోగపడతాయని, ఈ సమాజపు కనికట్టును ఇచ్చే విధంగా ఉంటాయని వారి సందర్భంగా అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు నాయకులు నాయకత్వం వహించాలని వారి సందర్భంగా అన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, జిల్లా నాయకులు చింతల రమేష్, శిలం వీరబాబు, సత్తెనపల్లి నరేష్, కొంగర నవీన్,సుజాత, కూరపాటి శ్రీను, భూక్య ఉపేందర్ నాయక్,షేక్ పాషా కనకాల వెంకటేశ్వర్లు,విజయ్,గిరి,రాజేష్,సాయి,అరుణ, రమ్య, అమరావతి, నరేష్, మురళి, రాజేష్ తో పాటుగా మరో 80 మంది క్లాసులో పాల్గొన్నారు. ఇతర ప్రజా సంఘాల నాయకులు బండి రమేష్, దొంగల తిరుపతిరావు, పిట్టల రవి, ఎర్ర శ్రీనివాసరావు, పటికల నాగేశ్వరరావు, బంధం శ్రీను, నవీన్ రెడ్డి, మురారి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# వైద్యం వికటించి బాలుడు మృతి

**రోజు రోజుకు పెరుగుతున్న అనుమతులు లేని ప్రైవేట్ క్లినిక్ లు.**

**చిన్నారి శవంతో హాస్పత్రి వద్ద బంధువుల ఆందోళన.**

**రవికృష్ణ హాస్పిటల్ లో ఘటన.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**అనుమతులు లేని ప్రైవేట్ క్లినిక్ లు రోజు రోజుకు పెరుగుతుండటం,వీటికి తోడుగా అర్హతలు లేని వైద్యుల వల్ల ఎప్పుడు, ఎవరికి ఏమవుతుందో తెలియని వింత పరిస్థితి నెలకొంది ప్రైవేట్ ఆస్పత్రులలో.. అచ్చం ఇలాంటి ఘటనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఉన్న రవికృష్ణ ప్రయివేట్ హాస్పిటల్ కు 8నెలల బాబుకు ఆర్.ఎం.పి.వైద్యం చేస్తుండగా,వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది.స్థానికులు,మృతుని బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..ఇబ్రహీంపట్నం మండలంలోని రాయపోల్ గ్రామానికి చెందిన మహేష్,ప్రవళిక ల దంపతుల కుమారుడు ప్రజ్వల్(8నెలలు)గల బాబుకు గత మ్మిడు రోజుల నుండి జ్వరం రావడంతో ఆస్పత్రికి వైద్యం కోసం తీసుకు వచ్చారు.అక్కడ చికిత్స అందిస్తుడగా వైద్యం వికటించి బాలుడు మృతి చెందాడు.బాలుడు మృతి చెందాడని తల్లిదండ్రుల తోపాటు బంధువులు ఆరోపిస్తూ హాస్పిటల్ ముందు బాలుడి మృతదేహంతో ఆందోళన చేపట్టారు. ఇలా అర్హత లేని వైద్యులు చికిత్స చేయడం వల్ల మా బాబు దంపతులు బంధువులు ఆరోపిస్తున్నారు.ఇలాంటి హాస్పిటల్ లపై ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు...



# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**అక్షర విజేత సిద్దిపేట**చిన్నకోడూర్ మండల కేంద్ర పరిధిలోని శేరిపల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చిన్నకోడూర్ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేయగా ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 16,800/- రూపాయలు, 5 మొబైల్ ఫోన్, 5 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు.పెంద్యాల రాజు. కొరవేణి రాజు.ఇరువురి గ్రామం చౌడారం.పిట్టల లింగం, గ్రామం సికిందలాపూర్.దండ్ల రాజు, గ్రామం మేడిపల్లి. పుల్లూరి రామాచారి, సిద్దిపేట పట్టణం.పరారీలో ఉన్న వ్యక్తిగోల్లెల ప్రశాంత్, గ్రామం మేడిపల్లి ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



# తాండ్ర వినోద్ రావుని కలిసిన తల్లాడ బిజెపి నాయకులు.

**అక్షర విజేత తల్లాడ:**ఖమ్మం జిల్లా తల్లాడ బిజెపి నాయకులు ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావుని హైదరాబాదులోని వారి గృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, తల్లాడ మండల బిజెపి ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్, మోర్చ మండల ప్రధాన కార్యదర్శి చల్లా నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యల గురించి తాండ్ర వినోద రావు దృష్టికి తీసుకెళ్లారు. పలు సమస్యలు పై సంబంధిత వారితో మాట్లాడి సమస్యలు త్వరగా పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# భార్యను చంపడానికి ప్రయత్నించిన భర్త అరెస్ట్



**అక్షర విజేత సిద్దిపేట**నిందితుని వివరాలు నీలం రాజు తండ్రి నారాయణ వయస్సు 33 సంవత్సరములు, ఇందిరమ్మ కాలనీ, సిద్దిపేట పట్టణం పై నిందితుడు తన భార్య నీలం అనిత, పై లేనిపోని అనుమానం పెట్టుకుని ఎట్లయినా చంపాలని నిర్ణయించుకుని నిన్న రాత్రి 8 గంటల సమయమున గ్రానైట్ రాయితో కనతపై తలభాగాన కొట్టగా తీవ్రమైన రక్తస్రావమైనది చుట్టుపక్కల వారు బంధువులు వచ్చి వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్లి అడ్మిట్ చేసినారు. భార్యను చంపడానికి ప్రయత్నించిన నీలం రాజును 24 గంటల లోపు అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనిత ఆరోగ్య పరిస్థితి గురించి సిద్దిపేట ఏసీపి మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు వెళ్లి పరామర్శించారు. మరియు గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# కొండపోచమ్మ జలాశయానికి నీళ్లు వదిలి రైతుల కష్టాలు తీర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



**అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )**వర్ష కాలం ప్రారంభమై రెండునెలలు పూర్తీ కావస్తున్నా వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో ఆరుగాలం శ్రమించే అన్నదాతలు సాగుకు నిరులేక అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని మర్కుక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ రెండు పంప్ ల ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రెండు పంటలకు నిరందించింది సాగునీటి కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను ఇరిగేషన్ అధికారుల సాయంతో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం స్పందించి మల్లన్న సాగర్ జలాశయం నుండి నీటిని కొండపోచమ్మ జలాశయం కు నీటిని విడుదల చేశారు. రైతులకు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ను పూర్తి చేస్తాం మంత్రి ఉత్తమ్...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం డిండి మండల కేంద్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్షా సమావేశంలో మాట్లాడారు. అదేవిధంగా డిండి ఎత్తిపోతల పనులను కూడా త్వరలో పూర్తి చేసి రైతాంగానికి సాగునీటిని అందిస్తామన్నారు. ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## దేవరకొండలో మారుతి సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ పట్టణంలోని ముదికొండ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మారుతి సూపర్



మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మారుతి సూపర్ మార్కెట్ ను ప్రారంభించి షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,నాయిని మాధవ రెడ్డి,ఎంపీపీ భవాని పవన్ కుమార్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిమీద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలి

**దేశభక్తిని ప్రతి ఒక్కరు చాటాలి: రామకోటి రామరాజు**



**అక్షర విజేత గజ్వేల్ :** స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న ప్రతి ఒక్కరు జాతీయ జెండాలను ఎగరావేయాలని జాతీయ జెండాలను ఆదివారం నాడు ఆవిష్కరించి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్బంగా మాట్లాడుతూ ముచ్చటైన మన మూడు రంగులంజెండాను మన ఇంటి పై ఎగరవేసి ప్రతి ఒక్కరు కూడ దేశభక్తి చాటాలన్నారు. ప్రతి వ్యక్తిలోనూ దేశభక్తి ఉప్పొంగాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశం అన్నారు. సర్వ మతాలకు మన దేశం పుట్టినిల్లు అన్నారు. ఈ నెల 13నుండి 15వరకు ప్రతి ఇంటి పై త్రివర్ణ పతకాన్ని ఎగరవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అమృత క్లినిక్ అధినేత వేములవాడ కనకచారి, రాజకుమార్, భాస్కర్, మల్లేశం, లక్ష్మీ నర్సయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి...

**అక్షరవిజేత, మెదక్ ప్రతినిధి :** తుక్కాపూర్ కాంగ్రెస్ నాయకులు లింగాల వెంకటేష్ కుమారుడు నర్సింలు లింగాల స్వామి కుమార్తె పావని వివాహానికి సిద్దిపేటలోని టీటీసి భవన్ లొ హాజరై నూతన వధువు వదలను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దుబ్బక కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి.కాంగ్రెస్ జిల్లా నాయకులు గందారి లత నరేందర్ రెడ్డి సోలిపేట ప్రసాద్ రెడ్డి .ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగల సాయి.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షడు లింగాల కృష్ణ.మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య.నాయకులు.రమేష్.సతీష్.స్వామి తో పాటు తదితరు పాల్గొన్నారు.



## సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ట్రయల్ రన్ నిర్వహించిన రాష్ట నీటిపారుదల శాఖ , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.

**అక్షర విజేత ములకలపల్లి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో సీతారామ ఎత్తిపోతల పథకం లో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెంలో నిర్మించిన రెండవ పంప్ హౌస్ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచారం మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా మంత్రి బటన్ నొక్కి పంప్ హౌస్ ట్రయల్ రన్ నిర్వహించారు. అనంతరం పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ, సహకారమరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో గోదావరి జలాలను ఉపయోగించాలని ఉద్దేశంతో 2017 న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన నిర్వహించామని తెలిపారు. మొదటి ఐదు సంవత్సరాలు పని పనులు బాగానే నడిచిన తరువాతే ఐదు సంవత్సరాలు నత్త నడకన సాగాయని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా కొత్తూరు, ఆర్కే రంగాపురం మరియు పూసుకుడం మూడు పంప్ హౌస్ ల ద్వారా గోదావరి జలాలను 104 కిలోమీటర్ల వరకు తీసుకువెళ్ల గలిగాం అని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 9.8 కిలోమీటర్ల దగ్గర మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మల చెరువుకి పనులు జరుగుతున్నాయని,దానికి కొంత భూసేకరణ మరియు కెనాల్ పనులు పూర్తి చేస్తే అక్కడ సుమారు 15,795 ఎకరాలకు అశ్వాపురం మండలంలో సాగులోకి వస్తుందని తెలిపారు. 74వ కిలోమీటర్ వద్ద 38 వేల ఎకరాల కు సాగునీరు దించే అవకాశం ఉందని, దీనికి కూడా భూసేకరణ పూర్తి చేస్తే ఈ సంవత్సరం వచ్చే సీజన్ కల్లా పూర్తి చేస్తే సాగులోకి వస్తుందని తెలిపారు. 74 కిలోమీటర్ల నుంచి 98వ కిలోమీటర్ వరకు రెండవ ప్యాకేజీ లో 34 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని 380 కోట్లు ఖర్చు పెట్టాలని, దీనికిగాను త్వరగా భూసేకరణ మరియు టెండర్లు పూర్తి చేయడం ద్వారా పైభాగానికి సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. 102 కిలోమీటర్ల వద్ద రాజీవ్ లింకు కెనాల్ ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ మంత్రి తర్వాత మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అది కేవలం సాగర్ కు నీరు ఇబ్బంది వచ్చినప్పుడు గోదావరి జలాలను వాడుకోవడానికి ఉపయోగపడుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో లక్ష ఇరవై వేల ఎకరాల పైన మీడియం ప్రాజెక్ట్ లైన వైరా లంకసాగర్ నాగార్జునసాగర్ ఆయకట్టులకు నీరు ఇవ్వచ్చు అని మంత్రి తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈరోజు రెండు మరియు మూడు లిఫ్ట్ పంపుల ట్రైలర్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. జలయజ్ఞంలో భాగంగా నాడు దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దాన్ని గత ప్రభుత్వం రిలీజ్ అయిన పేరుతో సుమారు తొమ్మిది రెట్ల అధిక విషయంతో 18 వేలకోట్ల వ్యయంతో మొదలుపెట్టి దానికి తల తోక రెండు తెలియకుండా, అక్కడ ఒక గుంట ఇక్కడ ఒక గుంట తొవ్వుకుంటూ పోతే ఈ ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత వాటి అన్నింటినీ సరిచేసి దీనిలో మొదటి ప్రాధాన్యత దేనికి ఇస్తే బాగుంటుంది, అనిసుమారు 8000 కోట్ల పైన గత ప్రభుత్వం నిరుపేయోగంగా ఖర్చుపెట్టిన ప్రజల డబ్బును



ప్రజలకు ఉపయోగపడే విధంగా సరిచేసి రాబోయే కొద్ది రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. పినపాక,అశ్వరావుపేట,సత్తుపల్లి, మధిర, వైరా,పాలేరు మరియు ఖమ్మం నియోజకవర్గంలోని ఒక మండలం ఈ ప్రాంతాలన్నింటికీ ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకేవలం భద్రాచలం మరియు ఇల్లందు నియోజకవర్గాలకు సాగునీరు అందేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ మరియు భూసేకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి వచ్చే సీజన్ కల్లా సాగునీరు అందించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు.నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఇది చారిత్రాత్మక రోజు అని ఎన్నో దశాబ్దాల నుండి గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని కొన్ని లక్షల ఎకరాల లో పారటానికి ఇది ముందు అడుగు గా భావిస్తున్నానని అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కువ కట్టుకు కట్టుకు తక్కువ ఖర్చుతో నీరు అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళు ున్నామని తెలిపారు. మా ప్రభుత్వం యొక్క లక్ష్యం ప్రతి ఏడాది 6 నుండి 6:30 లక్షల కొత్త ఏర్పాటు చేయడమని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు కాలంలో పై నుండి 35 లక్షల కొత్త ఆయకట్టుకు నీరు అందించడమే మా ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు బట్టి విక్రమార్క మరియు క్యాబినెట్ మంత్రుల ముఖ్య లక్ష్యం అని తెలిపారు. దీనిలో భాగంగానే ఈరోజు సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ట్రైలర్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా రెండు మరియు మూడు పంప్ హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,అదే రోజు వైరాలో నిర్వహించే బహిరంగ సభలో రైతు రుణమాఫీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు రైతు రుణాలు రైతులకు చెక్కులు అందించే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సీతారామ ప్రాజెక్టుకు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నీటి కేటాయింపులు జరగలేదని, అనేక ఆటంకాలు ఉన్నప్పటికీ మా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరిపి గోదావరి జలాల నుండి 67 టీఎంసీల నీరును సీతారామ ప్రాజెక్టుకు కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఇది చివరి దశలో ఉన్నదని 10 నుండి 15 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నుండి మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వల శ్రీనివాస్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాహుల్ బొజ్జ ఐఏఎస్ నీ టిపారుదుల శాఖ సెక్రెటరీ, ప్రశాంత్ జీవన్ పాటిల్ స్పెషల్ సెక్రటరీ నీటిపారుదల శాఖ,ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్,చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, ఎస్సీ కొత్తగూడెం ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ భద్రాచలం వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బలమైన శక్తిగా బీఆర్ఎస్

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి**

**అక్షర విజేత:చిగురుమామిడి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కొన్ని రోజులుగా పలు పత్రికల్లో.సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నుండి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారని ఊహాగానాలు వస్తున్నాయని, అలాంటి తప్పుడు కథనాలను నమ్మవద్దని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని, పార్టీ నిర్మాణం బలంగా ఉందని, ఎవరు కూడా పార్టీ మారే ఆలోచన చేయడం లేదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.హుస్నాబాద్ నియోజకవర్గానికి తాగు, సాగు నీరందించే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు పూర్తి చేశామని, కేవలం కాలువలు తవ్వితే సరిపోతుందని గుర్తు చేశారు. 1.4 టీఎంసీ సామర్థ్యం నుంచి 8.23 టీఎంసీలకు పెంచిన ఘనత



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ బాబుకు దక్కుతుందని తెలిపారు. కాళేశ్వరం నీటితో ప్రాజెక్టు నింపేందుకు ఎత్తిపోతలను ట్రయల్ రన్ కూడా చేశామన్నారు. పూర్తి దశలో ఉన్న ప్రాజెక్టుకు తామేదో చేసినట్లు కాంగ్రెస్ నాయకులు గొప్పలకు పోతున్నారని, వాటిని ప్రజలు గమనిస్తున్నారని వివరించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా. హుస్నాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. పూర్తయిన గౌరవెల్లి నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి అందజేసిన ఎస్సై చంద్రమోహన్

**అక్షర విజేత గజ్వేల్ :**పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను జగదేవ్పూర్ పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి అందజేశారు. జగదేవ్పూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.జగదేవ్ పూర్ గ్రామానికి చెందిన హరి ప్రసాద్, ఈనెల 10వ తేదీన సాయంత్రం 5 గంటలకు జగదే వ్ పూర్ గ్రామంలో తన సామ్ సంగ్ ఏ 125 ఎఫ్ సెల్ ఫోను పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు జగదేవ్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గునిశెట్టి రమేష్ సిఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. పోయిన ఫోను స్వాధీన పరచుకున్న తర్వాత బాధితున్ని జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ కి పిలిపించి సెల్ ఫోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే ఫోన్ లోని ఫోటోలను , బ్యాంక్ కి సంభందించిన వివరాలను దుర్వినియోగించే ప్రమాదం ఉంది కనుక వెంటనే ఫోన్, ఇతర వివరాలు సి ఈఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు .



# దేశ రాజకీయాల్లో స్వార్ధమే పరమాధి

దేశ రాజకీయాల్లో స్వార్ధమే పరమాధి గా అవకాశ రాజకీయాలు నడుస్తున్నాయి. రాజకీయ నాయకులు ప్రజల ఆశలనే తమ పెట్టుబడిగా, అవకాశాలుగా మారుకుంటున్నారు. ఓట్లు అడిగి వేయించుకున్న తరువాత వారి అసలు రంగు, బయటపెడుతున్నారు. ఇక్కడ మనం పార్టీలు మారే వారి గురించి స్పెషల్ గా చెప్పుకోవాలి. ప్రజల ఆశలను సమాధి చేస్తూ తమ రాజకీయ భవిష్యత్తు కోసం మాత్రం పాటు పడుతున్నారని చెప్పవచ్చు. ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలోకి వెళు_న్నారంటే ప్రజల నమ్మకాన్ని ఎలా నిర్వీర్యం చేస్తున్నారో తెలుస్తోంది.రాజకీయాల్లో అధికారం సంపాదించడం కోసం ప్రజలను ఆకట్టుకోవడం కోసం, ఎన్నో అబద్ధాలతో మభ్యపెడుతున్నారు. తీరా గెలిపిస్తే కొంతమంది నాయకులు వారి రాజకీయ భవిష్యత్తు కోసం పార్టీలు మారి ప్రజల ఆశలను గాల్లో కలిపేస్తున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై సర్కారు చేత పనులు చేయించకుండా.. అధికారం కోసం అధికారంలో ఉన్న పార్టీలోకి వెళ్ళిపోతున్నారు.పార్టీ మారడం చట్ట విరుద్ధం అని తెలిసినా రాజకీయ వలసలను ఎవ్వరూ కట్టడి చేయాట్లేదు . ఒక రకంగా చూస్తే పక్క పార్టీ వాళ్ళని తీసుకోవడం అంటే వాళ్లు కూడా ప్రజలను అవమానించినట్లే. ప్రజల వెనుకబాటుకు పార్టీ మారడం కూడా కారణంగా ఉంటోంది.ఇక పార్టీ మారాక ప్రజల కు సేవ చేయాలన్న బాధ్యతను పక్కనపెట్టి.. ఆ పార్టీలో కూడా రాజకీయంగా బలపడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ ఫిరాయించే అయారం గాయారం వల్ల పార్టీలో ఉన్న నికార్సైన కార్యకర్తలు, నేతలకు అన్యాయం జరుగుతోంది. దాంతో ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం, విశ్వాసం సన్నగిల్లుతోంది. ప్రజా సేవ పేరుతో గెలిచి ప్రజా తీర్పుకు వ్యతిరేకంగా పార్టీలు మారుతున్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే.

రాజకీయ ఫిరాయింపుల చట్టం రాజకీయ ప్రక్షాళనకు ఎంతో అవసరం. ఒక పార్టీ పై గెలిచి మరో పార్టీలోకి మారినోళ్లపై వేటు పడాల్సిందే. రాజకీయ సంస్కరణలు తేకుండా అభివృద్ధి జరగదు. దీనిపై స్పీకర్ కు ఉన్న అధికారాన్ని సక్రమంగా వినియోగించాలి. ఫిరాయింపులు కొనసాగితే.. పేదలతో పాటు యువత కూడా రాజకీయాలకు దూరమయ్యే అవకాశం ఉంటుంది.

గెలిసి ప్రజలను మోసం చేసిన నాయకులను శిక్షించడానికి పార్టీ ఫిరాయింపులు చట్టం కచ్చితంగా అమలు చేయాలి. ఎందుకంటే ఇది నేతల కంటే పబ్లిక్ కే ఎక్కువ అవసరం.

ఇకపోతే ఫిరాయింపులకు వ్యక్తిగత ఆస్తులు, వ్యాపారాలు కూడా కారణంగా మారుతున్నాయి. ఆస్తులు, వ్యాపారాల రక్షణ కోసం పార్టీలు మారాల్సిన పరిస్థితి వస్తోంది. దేశంలో ఇలాంటి రాజకీయాలు సాధారణమైపోయాయి. ఎందుకంటే ప్రతిపక్షంలో ఉంటే కక్షతో%ూ% అధికారపక్ష నేతలు వివిధ సంస్థలు (సిబిఐ, ఈడి,ఐటి) లతో దాడి చేయించి అధికార పార్టీలోకి చేర్చుకుంటున్నారు. ప్రజలచేతే ఏర్పడే ప్రభుత్వాలు కూల్చడం లాంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చ తేవడమే. రాజకీయ పిరాయింపుల వల్ల ఓటు వేయాలన్న ఆలోచన చనిపోతోంది. రాజకీయ వ్యవస్థ బాగు పడనంత కాలం పబ్లిక్ ఆశించిన మార్పు రాదు. జవాబు దారి నాయకత్వం చాలా అవసరం. యువత కూడా రాజకీయాలను క్షుణ్ణంగా గమనించాలి. ఫిరాయింపులు అభివృద్ధికి అడ్డం పడుతుంది. కనుక ఫిరాయింపు నేతలకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పట్ల.హరినాథ్

# ఉత్తమ సమాజ సేవకులు దోమాడకు పీవీ నరసింహారావు జాతీయ అవార్డు ప్రధానం


### శ్రీ ఫౌండేషన్ నిర్వాహకుల చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంసా పత్రం బహుకరణ

**అక్షర విజేత నక్కపల్లి:**ఉత్తమ సమాజ సేవకులు, శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దోమాడ సుందర రావుకు విశాఖలోని శ్రీ ఫౌండేషన్ నిర్వాహకుల చేతుల మీదుగా భారత మాజీ ప్రధాని, బహు ప్రజ్ఞాశాలి, దేశ ఆర్థిక సంస్కర్త, బహు భాషా కోవిదులు పీవీ నరసింహారావు 2024 సంవత్సరానికి జాతీయ అవార్డు సహా ప్రశంసా పత్రాన్ని ప్రధానం చేశారు. శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖలోని ద్వారకా నగర్ లో గల పబ్లిక్ పౌర గ్రంథాలయంలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఈ మేరకు ఉత్తమ మాజ సేవకులు దేవస్థానం పాలకవర్గ సభ్యులు సుందర్ రావు దంపతులకు జ్ఞాపికతో కూడిన ధ్రువపత్రం సహా ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఇతోధిక సమాజ సేవకులుగా సుందర్రావును గుర్తించినశ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు స్వర్గీయ శ్రీ పీవీ నరసింహారావు 2024 జాతీయ అవార్డు కు సుందర్రావును ఎంపిక చేసిన మీదట సుందర్ రవు దంపతులకు జ్ఞాపిక సహా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు సహా పలు ప్రభుత్వ విభాగాల అధికారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పలువురు పాల్గొన్నారు.





# మైనంపల్లి హన్మంతరావు ను కలిసిన గాడిపల్లి అనూప్



**అక్షర విజేత గజ్వేల్:**సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తనయుడు కాంగ్రెస్ యువ నాయకుడు గాడిపల్లి అనూప్ జన్మదినం సందర్భంగా ఆదివారం హైదారాబాద్ లో మైనంపల్లి హన్మంతరావు ను మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ యువ నాయకుడు అనూప్ కు మంచి రాజకీయ భవిషత్తు ఉందని తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అనూప్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు.అనంతరం అనూప్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని వారు ఎంతో ఆప్యాయంగా పలకరించి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఫారూక్ జానీ, తీగుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నుంచి తగ్గిన ఇన్ఫ్లో..

### 8 గేట్ల ద్వారా నాగార్జున సాగర్ నీటి విడుదల

నందికొండ : శ్రీశైలం నుంచి ఇన్ఫ్లో తగ్గడంతో నాగార్జునసాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లను 26 నుంచి 8 క్రస్ట్ గేట్లకు తగ్గించి నీటి విడుదల చేస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వరద తగ్గుముఖం పట్టడంతో గేట్లు తగ్గించినా జనం రద్దీ మాత్రం తగ్గలేదు. పర్యాటకులు డ్యామ్ క్రస్ట్ గేట్ల ద్వారా జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను వీక్షిస్తూ సెల్ఫీలు దిగుతూ సరదాగా గడిపారు. వరద ఉధృతి నేపథ్యంలో ఆదివారం కూడా లాంచీలను నాగార్జునకొండకు, జాలీ ట్రిప్పులను నడుపలేదు.

1,20,528 లక్షల ఇన్ఫ్లో

శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ డ్యామ్కు శనివారం 3 లక్షల క్యూసెక్కుల ఇన్ఫ్లో కొనసాగగా, ఆదివారం నాటికి 1,20,528 క్యూసెక్కులకు తగ్గింది. దాంతో డ్యామ్ క్రస్ట్ గేట్లను 26 నుంచి 8 గేట్లకు తగ్గించారు. 63,120 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణా పరీవాహక ప్రాజెక్టులలోకి ఇన్ఫ్లో తగ్గిపోవడంతో ఆల్మట్టికి 50,000, నారాయణపూర్కు 25,000, జూరాలకు 90,000, తుంగభద్రకు 36,739, శ్రీశైలానికి 2,25,744 క్యూసెక్కుల ఇన్ఫ్లో కొనసాగుతున్నది. తుంగభద్రకు ఇన్ఫ్లో తగ్గిన డ్యామ్ 19వ గేట్ ఊడిపోవడంతో 55,327 క్యూసెక్కుల అవుట్ ఫ్లో వస్తున్నది. ఎగువన ఇన్ఫ్లో లేకున్నా తుంగభద్ర గేట్ ఊడిపోయినందున మరో 20 టీఎంసీల వరకు నీరు శ్రీశైలం మీదుగా నాగార్జునసాగర్కు చేరనున్నది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 (312 టీఎంసీలు) అడుగులకుగానూ ప్రస్తుతం 588.00 (306.1010 టీఎంసీలు) అడుగులు ఉన్నది. క్రస్ట్ గేట్లతోపాటు ఎడమ కాల్వ ద్వారా 8,454, కుడి కాల్వ ద్వారా 741, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,557, ఎస్ఎల్బీసీ ద్వారా 1,800 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. సాగర్ రిజర్వాయర్ నుంచి మొత్తం 1,03,972 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉన్నది.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethateludaily@gmail.com